సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
గురువారం | 24 | అక్టోబర్ | 2024 | పేజీలు : 19



## నగరంలో మొదలైన అయ్యప్ప మాలధారణలు

శ్రీ ధర్మశాస్త్ర ఆలయంలో కన్నెస్వామికి మాలధారణ

మాల ధారనలతో సందడిగా మారిన అయ్యప్ప ఆలయాలు

ఆలయ వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ టి.ఆర్.బాలసుబ్రహ్మణ్యశర్మ



2లో

# నిర్మానుష్యంగా మొగిలిచర్ల గ్రామం



3నెలల కాలవ్యవధిలో 60 మరణాలు !

గ్రామానికి కీడు సోకిందని ప్రచారం

వేదపండితులు,గ్రామపెద్దల నిర్ణయంతో ఊరు బయటే వంటవార్పు

3లో




# కొత్త స్కూల్ బస్సులకు పాత నిబంధనలు వర్తించవా?

పరిమితికి మించి బడి పిల్లలను తీసుకెళ్తున్న స్కూల్ బస్

బస్సులకు కానరాని ఇనుప గ్రిల్స్

భద్రతా చర్యల లోపంతో బడి బస్సులు

అనుకోని పరిస్థితుల్లో ఏదైనా ప్రమాదం సంభవిస్తే బాధ్యులు ఎవరు?

ఇనుగుర్తి, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య): కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలు నాణ్యమైన విద్యను పొందడానికి ప్రభుత్వ పాఠశాలలను సైతం పక్కన పెట్టి డబ్బులు ఖర్చయినా పర్లేదు అని దగ్గర్లో ఉండే లేదా పట్ట ణాల్లో ఉండే పెద్ద పెద్ద ప్రైవేటు పాఠశాలలకు

మిగతా 3లో..

7లో

## కొండా అభిమానులను కంటికి రెప్పలా కాపాడుకుంటా మంత్రి కొండా సురేఖ

రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్న కొండా అభిమానులు




2లో



ఆందోళన బాటలో ఐదవ బెటాలియన్

## కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు

జాతీయ రహదారిపై చిన్నపిల్లలతో రాస్తారోకో

ఏక్ స్టేట్ ఏక్ పోలీస్ నినాదాలు

పిల్లలకు తండ్రి ప్రేమ దూరం చేయొద్దని వేడుకోలు

2లో

## పోలీస్ ఇన్‌స్పెక్టర్ పై ఫోక్సో కేసు

కేసు నమోదు చేసిన కజీపేట ఇన్‌స్పెక్టర్ వై. సుధాకర్ రెడ్డి



# కొత్త స్కూల్ బస్సులకు పాత నిబంధనలు వర్తించవా?

**పరిమితికి మించి బడి పిల్లలను తీసుకెళ్తున్న స్కూల్ బస్**

**బస్సులకు కానరాని ఇనుప గ్రిల్స్**

**భద్రతా చర్యల లోపంతో బడి బస్సులు**

**అనుకోని పరిస్థితుల్లో ఏదైనా ప్రమాదం సంభవిస్తే బాధ్యులు ఎవరు?**

మొదటి పేజీ తరువాయి..

పంపిస్తూ ఉంటారు.దూరంలో ఉన్న పాఠశాలలకు పిల్లలను స్కూల్ బస్ లో పంపడం లేక వారే తమ ప్రత్యేక వాహనాల మీద తీసుకెళ్తుంటారు.ప్రైవేటు విద్యా సంస్థలు విద్యార్థుల భద్రతను యాజమాన్యాలు గాలికి వదిలివేస్తున్నాయి.ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థులను ఇంటి నుంచి తీసుకురావడం,తిరిగి ఇంటికి చేర్చేందుకు స్కూల్ బస్సులను ఏర్పాటు చేస్తున్నాయి.పాఠశాలల్లో నడిచే బస్సులు నిబంధనలకు విరుద్ధంగా ఉంటూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నా యాజమా న్యాలు పట్టించుకోవడంలేదు.స్కూల్ బస్సుల్లో పిల్లల రక్షణకు సంబంధించి చర్యలు




చేపట్టడంలో యాజమాన్యాలు విఫలమవుతున్నాయి.అయితే ఇనుగుర్తి మండలం నుండి బడి పిల్లలను తీసుకువెళ్లే కేసముద్రంకు చెందిన శ్రీ వివేకవర్ధిని స్కూల్ బస్ పరిమితికి మించి బడి పిల్లలను తీసుకెళ్తూ ఏమాత్రం భద్రత చర్యలను పాటించకుండా పిల్లల జీవితాలతో చెలగాటమాడు తుంది.అంతేగాక విద్యార్థుల భద్రత కోసం బస్సుకు తప్పనిసరిగా ఇనుప




గ్రిల్స్ ఏర్పాటు చేయాలనే నిబంధన ఉంది.పాఠశాలల బస్సుల్లో ప్రయాణిం చేది చిన్నపిల్లలు కావడంతో బస్సు కదిలేటప్పుడు కిటికీల నుంచి చేతులు బయటకు పెట్టకుండా గ్రిల్స్ ఏర్పాటు చేయాలి.కానీ ప్రస్తుతం జిల్లాలోని విద్యా సంస్థల బస్సుల్లో చాలావాటికి గ్రిల్స్ ఏర్పాట్లు కానరావడం లేదు. అనుకోని పరిస్థితులలో ఏదైనా ప్రమాదం సంభవించి బస్సులో మంటలు చెలరేగితే వాటిని ఆర్పేందుకు ఫైర్ ఎక్స్టింగిషర్లు ఉపయోగించాలి.అగ్ని మాపక శాఖ నుంచి అనుమతి తీసుకొని బస్సుల్లో ఫైర్ ఎక్స్టింగిషర్లు ఏర్పాటు చేయాల్సిన యాజమాన్యాలు నిబంధనలు తుంగలో తొక్కుతున్నాయి. అదేవిధంగా విద్యార్థులు తమ బ్యాగులు పెట్టుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు ఉండాల్సి ఉండగా అవేమి ఉండడంలేదు.డ్రైవరుకు సంబంధించిన పూర్తి




వివరాలు,ఫొటో,పేరు,సెల్ నంబర్ విధిగా ప్రదర్శించాలనే నిబంధనను పక్కన పెడుతున్నారు.విద్యా సంస్థల బస్సుల్లో పని చేసే డ్రైవర్లకు రెండు సంవత్సరాలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించి మెడికల్ సర్టిఫికెట్ అందుబాటులో ఉండాలి.ఈ విషయమై యాజమాన్యాలు దృష్టి సారించడం లేదని సమాచారం.డ్రైవర్ పూర్తి ఆరోగ్యంతో ఉన్నట్లు యాజమాన్యాలు ధ్రువీకరించుకోవాల్సిన అవసరం ఉండగా అవేమీ పట్టించుకోవడం లేదు .అలాగే ప్రతి బస్సు డ్రైవర్ ఖచ్చితంగా యూనిఫామ్ ధరించాలనే నిబం ధనతో పాటు హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి 5 సంవత్సరాల అనుభవం ఉన్న వారినే డ్రైవర్లుగా నియమించుకోవాలనే నిబంధన ఉన్నప్పటికీ వాటిని లెక్కచేయడం లేదు.అడ్మిషన్ల సమయంలో విద్యార్థుల సంఖ్యపై పెట్టే శ్రద్ధ వారి భద్రతపై పెట్టడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.బడి బస్సులు భద్రంగా ఉంటేనే పిల్లలు సురక్షితంగా పాఠశాలకు వెళ్లి ఇంటికి చేరగలుగుతారు.కానీ, బస్సుల భద్రతపై ఎప్పుడూ సందేహమే.కాబట్టి రవాణాశాఖ జీవో నెంబర్ 35 ప్రకారం నిబంధనలను పాటించని స్కూల్ బస్సుల యాజమాన్యాలపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

## ఈవెంట్స్ యూనియన్ మండల అధ్యక్షుడిగా పులి రాజు



గీసుగొండ అక్టోబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య) : మండలంలోని ఈవెంట్స్ యూనియన్ నూతన కార్య వర్గాన్ని ఈవెంట్ నిర్వాహ కుల సమక్షంలో ఎన్నుకు న్నారు. అధ్యక్షుడిగా పోలబో యిన పులి రాజు, ఉపా ధ్యక్షుడిగా ఎం.డి సోనీ, కార్యదర్శిగా రంపిన సంజీవ రావు, కోశాధికారిగా సము ద్రాల ధర్మేందర్ ను ఎన్నుకున్నారు.కార్యవర్గ సభ్యులుగా కె.రమేష్, ఆంగోతు రాజు,అల్లం శ్రీకాంత్, తుప్పరి పున్నం,కూంచాల క్రాంతి కుమార్,ఇండ్ల చిన్నరాజు, ఎండి అక్బర్,బోనపురం శ్రీకాంత్,చల్లా కుమార్ ఉన్నారు.

## కోటగుళ్ళు గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ



గణపురం అక్టోబర్ 23 మేజర్ న్యూస్ సూర్య:కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళు గోశాల గోమాతలకు గణపురం మండలం వెంకటేశ్వర్ల పల్లి గ్రామానికి చెందిన పులిగిల్ల కవిత రవి దంపతులు బుధవారం దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆశీర్వచ నాలు తీర్థప్రసాదాలను అందజేశారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# నిర్మానుష్యంగా మొగిలిచర్ల గ్రామం

**3నెలల కాలవ్యవధిలో 60 మరణాలు !**

**గ్రామానికి కీడు సోకిందని ప్రచారం**

**వేదపండితులు,గ్రామపెద్దల నిర్ణయంతో ఊరు బయటే వంటవార్పు**

గీసుగొండ అక్టోబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని మొగిలిచర్ల గ్రామంలో సుమారు 6500 మంది జనాభా నివాసం ఉంటున్నారు.గ్రామంలో గత 3నెలల వ్యవధిలో సుమారు 60 మంది వివిధ కారణాలతో మృత్యువాత పడ్డారు.వీరిలో కొందరు అనారోగ్యంతో,మరి కొంతమంది రోడ్డు ప్రమాదంలో, కొందరు ఆత్మహత్యలు చేసుకోవడం,వయసు రీత్యా మరికొంతమంది చనిపోయారు.గ్రామంలో ఒకరి తర్వాత మరొకరు మృతి చెందడంతో గ్రామస్తుల్లో అలజడి నెలకొంది.గ్రామంలో జరుగుతున్నవి సహజ మరణాలా?అనారోగ్యంతో ప్రాణాలు వదులుతున్నారా? లేక ఏదైనా కీడు వల్ల చనిపోతున్నారా? అనే చర్చ ప్రజల్లో నెలకొంది.వరుస మరణాలతో గ్రామస్థులు ఊరికి కీడు జరిగిందని భావించి వేదపండితుల ను ఆశ్రయించారు.

**ఊరు బయటే వంటా వార్పు**

వేద పండితులు, గ్రామ పెద్దల సూచన మేరకు పొద్దు పొడవకముందే గ్రామాన్ని వదిలి రోజంతా పొలాల్లోనే ఉండాలని నిర్ణయించుకున్నారు.గ్రామ పెద్దల నిర్ణయాన్ని గౌరవిస్తూ ఊరిలోని ఇళ్లకు తాళాలు వేసుకొని ఊరి శివార్లలో వనవాసానికి వెళ్లారు. గ్రామస్తులు బయటకు రావడంతో మొగిలిచర్ల గ్రామం నిర్మానుష్యంగా మారింది. గ్రామంలో గత 3నెలల వ్యవధిలో సుమారు 60 మంది చనిపోయారని గ్రామస్తులు చెబుతున్నారు.గ్రామ పెద్దలు, పండితుల సూచన మేరకు ప్రతి ఒక్కరూ ఉదయాన్నే పొద్దు పొడవక ముందే నిద్రలేచినదే



తడవు ఆరుబయట కల్లాపి చల్లకుండా, పొయ్యి ముట్టించకుండా అందరూ తమ పంట పొలాలు,చెలకల దగ్గరికి వెళ్లాలని లేదా ఊరి పొలిమేర అవతలకు తరలివెళ్లి అక్కడే వంటావార్పు చేసుకొని సాయంత్రం తర్వాత గ్రామంలోకి రావాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు.దీంతో బుధవారం ఉదయాన్నే గ్రామ ప్రజలు మొత్తం ఊరు అవతలికి వన భోజనాలకు తరలివెళ్లారు.ఇప్పటి నుంచి అయినా తమ గ్రామానికి కీడు పోయి, మంచి జరుగుతుందని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఆధునిక సాంకేతిక కాలంలో ఇలాంటి మూఢ నమ్మకాలు సరికాదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



## తాడిచెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

గణపురం అక్టోబర్ 23 మేజర్ న్యూస్ సూర్య:మండల కేంద్రానికి చెందిన పల్లె అశోక్ అనే గీత కార్మికుడు మంగళవారం సాయంత్రం ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి తీవ్ర గాయాలయ్యాయి. రోజువారి గీత వృత్తిలో భాగంగా అశోక్ మంగళవారం సాయంత్రం నగరంపల్లి శివారు లంబడి తండా సమీపంలోని తాడిచెట్టు ఎక్కుతున్న క్రమంలో మధ్యలోకి వెళ్లాక మోకు జారిపోవడంతో కింద పడిపోయాడు దీంతో వెంటనే సహచర గీత కార్మికులు అతన్ని భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. తాడిచెట్టు పై నుండి పడిన అశోక్ నడుము, తలకు, కాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయి.

## బిసి పవర్ మండల అధ్యక్షుడిగా భూస రాజు



నర్సంపేట అక్టోబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య): పట్టణం లోని స్థానిక బీసీ పవర్ కార్యాలయంలో నియోజకవర్గ అధ్యక్షులు బానే సుభాష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీసీ పవర్ నర్సంపేట మండల అధ్యక్షుడిగా మహేశ్వరం గ్రామానికి చెందిన భూస రాజుని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బీసీ పవర్ అధ్యక్షులు, బీసీ కులాల ఐక్యవేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ హాజరయ్యారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ పాలకులకు బీసీలపై సవతి తల్లి ప్రేమ కనబరుస్తున్నారని, అగ్రవర్ణ రిజర్వేషన్లు అమలు చేస్తూ, జీవో నెంబర్ 29 ద్వారా బీసీ విద్యార్థుల్లో వెలుగులు లేకుండా చేయడమే లక్ష్యంగా కుట్ర పన్నుతున్నారని అన్నారు.ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు భూస రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షుడుగా ఎన్నికొన్న వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మచ్చిక రాజు గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు వరంగంటి కవిత, డివిజన్ అధ్యక్షురాలు గాదం స్వప్న, రేఖ, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు కొమ్మ శ్రీకాంత్, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు మూటం కన్నీ ముదిరాజ్ లు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభాస్ జన్మదిన వేడుకలు



చిట్యాల, అక్టోబర్ 23 మేజర్ న్యూస్: సినీనటుడు యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ పుట్టిన రోజు వేడుకులను బుధవారం మండల కేంద్రంలో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేకు కోసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ హాస్పిటల్లో కోడి గుడ్లు, పండ్ల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి శ్రీనివాస్, ఉయ్యాల రమేష్, నేపాలి రాకేష్, డీజే ప్రభు, నేపాలి రాజేష్, మాటూరి లవన్ బాబు, మల్లవేన రమేష్, బుర్ర నాగరాజు, ముడుతనపల్లి రాజు, సర్థార్, వంశీ తదితరులు పాల్గొన్నారు.




## నేడు అడ్వాన్స్ ట్రైనింగ్ అడ్మిషన్ల భర్తీపై అవగాహన సదస్సు

### యువతీ,యువకులు ఈ సదస్సును సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ అక్టోబర్ 23 మేజర్ న్యూస్ సూర్య:భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఆడ్వానస్డ్ ట్రైనింగ్ సెంటర్ లో గురువారం అడ్మిషన్ల భర్తీపై అవగాహన సదస్సు ఉందని, యువతీ యువకుడు ఈ సదస్సును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు . బుధవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో 24వ తేదీ గురువారం ఉదయం 11 గంటలకు 172 అడ్మిషన్లు భర్తీపై నిర్వహించనున్న అవగాహన సదస్సు ఏర్పాట్లుపై ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువతకు ఉపాధి కల్పన ధ్యేయంగా అవకాశాలున్న కోర్సులను ప్రభుత్వం అధ్యయనం చేసి ఈ సంవత్సరం నూతనంగా 6 కోర్సులను ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. 10 వ తరగతి ఆపై విద్యార్హతలున్న అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఈ నెల 30వ తేదీ వరకు దరఖాస్తు చేయుటకు అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సంవత్సరం అడ్మిషన్లు జరుగుతున్నాయని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అర్హత కలిగిన యువతీ, యువకులకు ఈ కోర్సులు అభ్యసించడంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని యువతీ, యువకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,ఐటిఐ ప్రిన్సిపల్ జామ్లా నాయక్, డిఆర్డిఓ అవినాష్, పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, మేనేజర్ రాములు, సహకార అధికారి వాలియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీ రిపబ్లిక్ డే కు ఎంపికైన ఎల్.బి కళాశాల విద్యార్థిని

### అభినందించిన కళాశాల చైర్మన్ జి.భాగ్య నారాయణ



వరంగల్ అక్టోబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య)నవంబర్ 12 నుండి 21వ తేదీ వరకు మహారాష్ట్రలోని లో జల్గంలో ఫ్రీ రిపబ్లిక్ డే కు లాల్ బహదూర్ కళాశాల నుండి జాతీయ సేవా పథకం ఎన్.ఎస్.ఎస్ విద్యార్థిని బానోతు దివ్య, బి.కాం కంప్యూటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఎంపికైనట్లు చైర్మన్ జి.బాగ్య నారాయణ తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ జి.భాగ్య నారాయణ,సెక్రటరీ ఎన్.వినయ్ కుమార్,ట్రెజరర్ ఎన్.ఎం రమేష్, ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ డిహెచ్ రావు విద్యార్థినిని అభినందించారు.కార్యక్రమంలో కళాశాల జాతీయ సేవ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ ఏ రాఘవేందర్ రెడ్డి, హింగే రాజేశ్వరరావు, ఉమ్మగొని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ కళాకారుల జిల్లా కన్వీనర్ గా గడ్డం స్వరూప



కాటారం, అక్టోబర్ 23, మేజర్ సూర్య న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం శంకరం పల్లి గ్రామానికి చెందిన గడ్డం స్వరూప తెలంగాణ ఉద్యమ కళాకారుల ఫోరం జిల్లా కన్వీనర్ గా నియమించినట్లు తెలంగాణ ఉద్యమ ఫోరం కళాకారుల రాష్ట్ర కార్యదర్శి సురేందర్ రెడ్డి తెలిపారు.. ఈ సందర్భంగా గడ్డం స్వరూపం మాట్లాడుతూ ఉద్యమ కళాకారుల సంక్షేమమే లక్ష్యంగా ఉద్యమ కళాకారుల గొంతుకగా పనిచేస్తానని తెలిపారు. ఉద్యమ కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. రాజకీయ పార్టీలకు కళాకారులు ధూంధాం ఆటపాటలు లేకుండా ఏ కార్యక్రమం జరగదని, ప్రభుత్వ పథకాలను కూడా ప్రజల తీసుకెళ్లడానికి కళాకారులు ఎంతో కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కార్యదర్శి సురేందర్ రెడ్డికి, కన్వీనర్ పోశెట్టి, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గడ్డం సుధాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్వరూప నీయకం పట్ల మండలంలోని ఉద్యమకారులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# పథకాలను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలి

### ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆక్టోబర్23,మేజర్ న్యూస్(సూర్య): ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలన్నారు. జిల్లా కలెక్టర్, బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో (డిఐపిసి) జిల్లా స్థాయి ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ, సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ టీ – ప్రైడ్ స్కీమ్ ద్వారా జిల్లాలోనీ షెడ్యూల్ ట్రైబ్ (ఎస్టీ) (12) మందికి రూపాయలు–41, 26,216/– లక్షలు, షెడ్యూల్ క్యాస్ట్ (ఎస్సి) 03, మందికి రూపాయలు –8,47,615/– లక్షలు, మొత్తం 49,లక్షల 73వేల 831/– రూపాయల నిధుల కేటాయింపు కోసం కమిటీ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం (15) మంది ఎస్సి,ఎస్టీ, లబ్ధిదారులకు సబ్సిడీ ఋణాల ప్రతిపాదనలు పంపమన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు పిఎం విశ్వకర్మ, టీ ప్రైడ్, తదితర సౌకర్యాల ద్వారా జిల్లాలోని యువతీ,యువకులు వ్యాపార రంగాల్లో ప్రవేశించి ఉపాధి అవకాశాలను పొందాలని సూచించారు.పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్, పౌల్ట్రీ ఫామ్, రైస్ మిల్లు, జేసిబి, లారీలు, చిల్లి వ్యాపారం తదితర వాణిజ్య వ్యాపారాలు ఉన్నాయని, ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు.

యువతి,యువకులు, ప్రజలకు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలపై పూర్తి అవగాహన కల్పించాలని సంబధిత అధికారులకు సూచించారు.భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న గ్రామాల్లో ప్రజలకు తమ పరిధిలో ఉన్న ప్రభుత్వ పథకాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జిఎం ఏ.సత్యనారాయణ, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ నరేష్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహ స్వామి, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సునీత, టీపిఓ సాయిరాం,ఎస్టీ, ఎస్సి,సంక్షేమశాఖల అధికారులు, ఆర్డీవో సాయి చరణ్, సంబధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రాలు సజావుగా సాగేలా చూడాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

కమలాపూర్ అక్టోబర్ 23 మేజర్ న్యూస్ సూర్య :కమలాపూర్ మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా సజావుగా నిర్వహించాలని ఐకేపీ, పీఏసీఎస్ నిర్వాహకులకు, అధికారులకు, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు.కమలాపూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లోని,ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆకస్మిక తనిఖీ చేశారు. రైతులు ఆరబెట్టిన ధాన్యం తేమశాతాన్ని పరిశీలించారు.ఐకేపీ కేంద్రంలో నిర్వహిస్తున్న రిజిస్టర్ లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని , రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కేంద్రాల వద్ద సకల సౌకర్యాలు కల్పించాలని సూచించారు.వాతావరణం మార్పు దృష్ట్యా కేంద్రాల్లో వర్షాలకు ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలన్నారు.గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలని తెలిపారు. ప్రభుత్వం అందించే రూ.500 ప్రోత్సాహకం అర్హులందరికీ అందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో, ఎంపీడీవో బాబు, మండల తహసీల్దార్ సురేష్, అగ్రికల్చర్ ఆఫీసర్ లక్ష్మారెడ్డి, జన్ను యాకయ్యా,ఐకేపీ నిర్వాహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# గీసు'కొండా'అంటే అండా

**గీసుగొండ ప్రజల సహకారం మరువలేనిది**

**మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ జన్మదిన వేడుకలో**

**పాల్గొన్న మంత్రి కొండా సురేఖ**

**బొకేలు,శాలువాలు,గిఫ్ట్ లు తేవద్దు**

**సేవా కార్యక్రమాలు చేయాలని పిలుపు**

**రడం భరత్ ఆధ్వర్యంలో ఘనంగా కొండా మురళి జన్మదిన వేడుకలు**



గీసుగొండ అక్టోబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య): గీసుగొండ అంటే కొండా దంపతులకు ప్రత్యేక అభిమానమని రాష్ట్ర అటవి, పర్యావరణ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.బుధవారం మండలంలోని కొమ్మాల గ్రామంలో స్థానిక మండల నాయకులు రడం భరత్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిధర్ రావ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కొండా మురళీ జన్మదిన వేడుకలకు అటవీ, పర్యావరణ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరై జన్మదిన కేకును కట్ చేసి అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొండా అంటే గీసుగొండకు అండా అని మొదటి నుండి గీసుగొండ మండల ప్రజలు ఎల్లప్పుడూ కొండా దంపతులకు అండగా నిలిచారని,తాను ఎంపీపీ నుంచి మంత్రి స్థాయికి రావడానికి గీసుగొండ ప్రజల అభిమానం,సహకారం,కష్టం ఉందని అన్నారు. గీసుగొండ అంటే తమకు ప్రత్యేకమైన అభిమానమని,ఏ కష్టం వచ్చి నా తాము ప్రజలకు అండగా ఉంటామని అన్నారు, జన్మదిన శుభాకాంక్షలు తెలపడానికి వచ్చేవారు బొకేలు, శాలువాలు, కండువాలు,గిఫ్ట్ లతో రావద్దని సూచించారు.ప్రజలకు మేలు జరిగే సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపు నిచ్చారు.రడం భరత్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు.మీఅందరి తరుపున కొండా మురళిదర్ రావ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నానని అన్నారు.జన్మదిన శుభాకాంక్షలు సందర్భంగా హన్మకొండలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొనాలని, రక్తదానంతో మరొకరి ప్రాణం నిలుపవచ్చని అన్నారు. కార్యక్రమంలో కొండా అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# అంగన్వాడి కేంద్రాలు బాలల భవిష్యత్తుకు పునాదులు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### జిల్లా కేంద్రంలో అంగన్వాడి కేంద్రం ఆకస్మిక తనిఖీ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి అక్టోబర్ 23 మేజర్ న్యూస్:అంగన్వాడి కేంద్రాలు బాలల భవిష్యత్తుకు పునాదులు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు బుధవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిదిలోని హనుమాన్ నగర్ -2 అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో ఆయన అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహారం పంపిణీ, పిల్లల హాజరు, పిల్లలు, బాలింతలు, గర్భిణిలకు అందిస్తున్న సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆహార నాణ్యత, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ చర్యలను అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలు బాలల భవిష్యత్తును నిర్మించడంలో ముఖ్య పాత్ర అన్నారు. చిన్నారులకు క్రమం తప్పక ఎత్తు, బరువు పరీక్షలు నిర్వహించాలని, ఎత్తుకు తగిన బరువు లేని పిల్లలపై ప్రత్యేక ఫోకస్ చేయాలని, బాలామృతం అందించాలని సూచించారు.ప్రతి అంగన్వాడి సిబ్బంది చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆయన





ఆదేశించారు. అలాగే అంగన్ వాడి కేంద్రానికి వస్తున్న చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ చర్యలు పాటించాలని సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు సిబ్బంది అంగన్ వాడి కేంద్ర సమస్యలను తెలిపారు. ఇందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ చిన్నారులకు కుర్చీలు, ఆట వస్తువులు సౌకర్యాలు కల్పిస్తామని, శాశ్వత భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫ్రీ స్కూల్ చిన్నారులకు మెప్మా ద్వారా యూనిఫామ్స్ అందచేస్తామని తెలిపారు. క్రమం తప్పక అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసి సేవలను పర్యవేక్షణ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి: ఎస్ఐ అభినవ్

### మేడిపల్లి లో సీసీ కెమెరాలు ఏర్పాటుపై అవగాహన

కాటారం, అక్టోబర్ 23, మేజర్ సూర్య న్యూస్: మండలంలోని ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కాటారం ఎస్సై అన్నారు. బుధవారం మండలంలోని మేడిపల్లి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటుపై గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై అభినవ్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు గురించి సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని, టెక్నాలజీ ద్వారా ప్రజలకు మరింత దగ్గర సేవలు చేయడానికి సీసీ కెమెరాలు ఉపకరిస్తాయని తెలిపినారు. అమాయకులను చట్టం నుండి రక్షించడానికి సిసి కెమెరాలు బాగా ఉపయోగపడతాయని సీసీ కెమెరాలు ఫుటేజ్ వల్ల కోర్టులో నిందితులకు తప్పకుండా శిక్ష పడుతుందని తెలిపినారు. సీసీ కెమెరాల వల్ల నేరాలు జరగకుండా నియంత్రించవచ్చని అదే కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండడానికి కూడా ఉపకరిస్తాయి అన్నారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది కానిస్టేబుల్ తో సమానమని, 24 గంటలు 365 రోజులు నిర్విరామంగా నిరంతరాయంగా సీసీ కెమెరాలు పనిచేస్తాయని తెలిపినారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన పుట్ట మధు



కాటారం, అక్టోబర్ 23, మేజర్ సూర్య న్యూస్: మండల కేంద్రం లో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబాలను పెద్దపల్లి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదు పరామర్శించారు. బుధవారం కాటారం మండలం గారెపల్లిలో ని మాదారపు రమేష్, సింగనబోయిన సుందర్ లు ఇటీవల మరణించగా, వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పుట్ట మధు వెంట బిఆర్ఎస్ పార్టీ మండల ఇన్చార్జి జోడు శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు రామిళ్ళ కిరణ్, జక్కు శ్రావణ్, ఊర వెంకటేశ్వరరావు, పంతకాని సడవలి, గాలి సడవలి, తైనేని సతీష్, శ్రీనివాస్, గుండ్లపల్లి అశోక్, గంట సమ్మయ్య, జిమ్మిడ సమ్మయ్య, ఉప్పు సంతోష్ ఉన్నారు.

## ఘనంగా కొండా మురళి జన్మదిన వేడుకలు

కాశిబుగ్గ 23 అక్టోబర్ మేజర్ న్యూస్ (సూర్య): మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని సికేఎం కాలేజ్ కొండా యువసేన ప్రెసిడెంట్ మరియు వరంగల్ ఈస్ట్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బత్తుల వినోద్ ఆధ్వర్యంలో సి.కేం కళాశాల వద్ద కేక్ కటింగ్ మరియు పండ్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది.ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ నాయకులు పిసిసి డెలికేట్ మెంబర్ నల్గొండ రమేష్ పాల్గొని కేక్ కటింగ్ మరియు పండ్ల పంపిణీ చేశారు.అనంతరం నల్గొండ రమేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మా అభిమాన నాయకుడు కొండ మురళీధర్ రావు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండి పేదలకు ఎప్పుడు సేవ చేసేలా భగవంతుని శక్తి నివ్వాలని ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇనుగాల బాబు,నీలం మధు,నాగోతు మురళి,కుసుమ మురళి,చిమ్మని వేణు,కొమ్ముల ప్రదీప్,అరుణ్,ఎండి నవాజ్,శరత్, శ్రీధర్,చంటి మరియు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు కొండ అభిమానులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ పోలీస్ మీ పోలీస్

## పోలీస్ విది విధానాల గురుంచి, నూతన పరికరాల గురుంచి విద్యార్థులు తెలుసుకోవాలి: ఎస్ఐ సురేష్

నర్సింహుల పేట అక్టోబర్ 23 సూర్య మేజర్ న్యూస్. పోలీస్ విధి విధానాల గురించి నూతన పరికరాల గురించి, చట్టాల గురించి విద్యార్థులు తెలుసుకోవాలి ఎస్ఐ సురేష్. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమాల్లో భాగంగా జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు నర్సింహులపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో లో ఓపెన్ హౌస్ కార్యక్రమం లాంఛనంగా నిర్వహించారు.నర్సింహులపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఉన్న ప్రభుత్వ హై స్కూల్, మోడల్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు దాదాపు 200 మంది ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో ఎస్ఐ సురేష్ స్వయంగా పిల్లలకు ఆయుధాల గురించి, పోలీసు చట్టాల గురించి, సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాల గురించి, డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ డివైస్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి మరియు సైబర్ నేరాల గురించి వివరించారు.పోలీసులు ఉపయోగిస్తున్న ఆయుధాల గురించి, ఏకే 47, ఎస్ఎల్ఆర్, కార్బన్, 9 ఎం ఎం పిస్తొల్, బీడీ టీమ్, ఫింగర్ ప్రింట్, క్లూస్ టీమ్, షీటీమ్, భరోసా, కమాండ్ కంట్రోల్ రూమ్ సీసీ





కెమెరాలు, రోడ్డు ప్రమాదాలు స్పీడ్ లేజర్ గన్, ట్రాఫిక్ రూల్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన కిట్, డాగ్ స్క్వాడ్స్, సైబర్ క్రైమ్ తదితర స్టాల్స్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు సిబ్బంది విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు మరియు ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని మరియు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు విద్యార్థినీ విద్యార్థులు స్వయంగా ఆయుధాల గురించి తదితర అంశాల గురించి వాటి పేర్లు అడిగి తెలుసుకున్నారు. బాలికలు మహిళల రక్షణకు ఏర్పాటుచేసిన భరోసా కేంద్రం యొక్క సేవల గురించి అవగాహన కల్పించడం జరిగింది. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి, డయల్ 100, సైబర్ నేరం జరగగానే 1930 టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి కూడా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సురేష్ , పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## రైతులకు రైతు భరోసా ఇవ్వాలి

### ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పూసల రాజేంద్రప్రసాద్



కాటారం, అక్టోబర్ 23, మేజర్ సూర్య న్యూస్:రైతులకు రైతు భరోసా ఇవ్వాలని లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పూసల రాజేంద్రప్రసాద్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మంత్రి శ్రీధర్ బాబుకి ముఖ్యమంత్రి అయ్యే ఉద్దేశం ఉంది కానీ మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే ఉద్దేశం లేదని ఈ సందర్భంగా విమర్శించారు. కాటారం నుండి కొయ్యూరు వరకు గల రహదారి నెలలు గడుస్తున్న పూర్తి కావడంలేదని,. సంబంధిత కాంట్రాక్టర్ మంత్రి సొంత గ్రామం అయినందున ఆ సదర్ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవడం లేదని తెలిపారు. ఎన్నికలలో ముందు నియోజకవర్గంలో ఇసుక లారీలను బందు చేస్తామని హామీ ఇచ్చిన మంత్రి ఎలక్షన్ తర్వాత మర్చిపోయారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఓవర్ లోడ్లతో వెళుతున్న లారీల వలన గాడాలు పడి వాహనదారులు కిందపడి చనిపోతున్నారని , ప్రమాదాల విషయం తెలిసిన కూడా మంత్రి పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు.. ఈ కార్యక్రమం లో మల్హార్ మండలం ఇంచార్జి బొమ్మనా భాస్కర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాగె రంజిత్ కుమార్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు జిల్లెల శ్రీశైలం, మండల నాయకులు మంత్రి సునీల్, బొంతల రవి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకి అండగా కాంగ్రెస్ పార్టీ



కన్నాయిగూడెం, అక్టోబర్ 23 (మేజర్ న్యూస్ సూర్య):బుధవారం రోజున మంత్రివర్యులు సీతక్క గఆదేశాల మేరకు మరియు డీసీసీ అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు బుట్టాయిగూడెం గ్రామానికి చెందిన జంబూల సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మరణించగా వెంటనే తెలుసుకున్న కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జాడి రాంబాబు మరియు మండల నాయకులు... సమ్మక్క కుటుంబం వద్దకు వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి బియ్యం కూరగాయలు, వంట సామాను ఇచ్చి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు రుణపడి ఉంటామని సీతక్క సేవలు ఎప్పటికి ప్రజాసేవకే అంకితం అని తెలిపి వారి కుటుంబానికి పూర్తి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ నాయకులు,జిల్లా నాయకులు,యూత్ నాయకులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి రూ.26 వేలు అందజేత



చెన్నారావుపేట అక్టోబర్ 23 (సూర్య మేజర్ న్యూస్): మృతుడి కుటుంబానికి రూ.26 వేలను బుధవారం అం దించారు. చెన్నారా వుపేట గ్రామానికి చెందిన తడుక అనిల్ నేతాజీ వికలాంగుల పొదుపు సంఘంలో సభ్యుడిగా ఉండి ఇటీవల మరణించగా అతని మొత్తం లావాదేవీలు తన సోదరుడైన తడుక రాజుకు రూ.26 వేలను అందజేశారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు జెట్టబోయిన వీరభద్రయ్య, కార్యదర్శి ఎదు రబోయిన రవికాంత్, సభ్యులు పాలకుర్తి శివ, హంస నారా యణ, రామకృష్ణ, ననుమాస నరసయ్య, దొంతి సంతోష్, దొంతరబోయిన అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు పై ఇంచార్జిలు పూర్తి అవగాహన కలిగి ఉండాలి

### అధికారులతో సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




భూపాలపల్లి రూరల్ అక్టోబర్ 23 మేజర్ న్యూస్ సూర్య:ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలు కొనుగోళ్లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో 2024-25 వరి ధాన్యం కొనుగోలుపై జిల్లా పౌర సరఫరాల సంస్థ, శాఖ ఆధ్వర్యంలో మార్కెటింగ్, సహకార, డిఆర్డీఓ, వ్యవసాయ, తూనికలు, కొలతలు శాఖల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు పూర్తి



అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. సన్న ,దొడ్డు రకం ధాన్యాలను సకాలంలో, వేరువేరు కౌంటర్ల ద్వారా కొనుగోలు చేయడానికి కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలనీ, రకాలను గుర్తు పట్టేందుకు స్పష్టమైన మార్కింగ్ చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పర్యవేక్షణను మండల, జిల్లా అధికారులు పర్యవేక్షణకు నియమించనున్నట్లు తెలిపారు. అనంతరం సన్న, దొడ్డు రకాలు గుర్తించడం, కొనుగోళ్లలో పాటించాల్సిన జాగ్రత్తలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలకు అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, పౌర సరఫరాల సంస్థ డిఎం రాములు, మార్కెటింగ్ అధికారి కనుక శేఖర్, డి ఆర్ డి ఓ అవినాష్, సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, తూనికల కొలతలు శాఖ అధికారి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన సెంట్రల్ జోన్ డిసిపి

### రక్తదానంలో పాల్గొన్న పోలీస్ అధికారులు, సిబ్బంది

### రక్త దాతలకు ప్రశంస పత్రాలు అందించిన నిర్వాహకులు

వరంగల్ క్రైమ్ అక్టోబర్ 23 సూర్య న్యూస్: పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఐఎంఏ హాలులో ఎంజియం రక్తనిది సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని బుధవారం సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా ప్రారంభించారు. ఈ శిబిరానికి మట్టేవాడ , ఇంతేజార్ గంజ్ , మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ల పరిధిలోని యువకులతో పాటు పోలీస్ అధికారులు ఉత్సాహం ఈ రక్తదాన పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం రక్తదానము చేసిన వారికి డీసీపీ మేడం చేతుల మీదుగా సర్టిఫికెట్లు, పండ్లు, హెల్దీ డ్రింక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఏ సి పి నందిరాం నాయక్, ఇన్స్ స్పెక్టర్లు తుమ్మ గోపి, సుకూర్, వెంకట రత్నంతో పాటు యం. జి. యం రక్తనిది ఇంచార్జ్ మేరీ, ఎస్.ఐ లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# క్షణికావేశంలో కత్తులతో దాడి

### ఎస్సీ ఎస్టీల మధ్య ఆధిపత్య పోరు

### బొడ్రాయి దగ్గరికి చేరిన బెల్ట్ షాపు గొడవ

### కత్తులతో హల్చల్ చేసిన ఓ వర్గం వ్యక్తులు

### స్థానికంగా కలకలం రేపిన ఇరువర్గాల మధ్య దాడులు

వరంగల్ క్రైమ్ అక్టోబర్ 23 సూర్య న్యూస్: ఎస్సీ ఎస్టీ వర్గాల మధ్య ఆధిపత్య పోరు దాడి ప్రతి దాడులకు దారితీసింది. బెల్ట్ షాపు దగ్గర జరిగిన గొడవ బొడ్రాయి గద్దెకు చేరుకొని ముష్టి దాడులకు చోటు చేసుకుంది. క్షణికావేశంలో కత్తులతో దాడులు చేయడంతో పలువురికి గాయాలయ్యాయి. అందరూ వ్యక్తుల మధ్య జరిగిన గొడవ ఇరు కాలనీ వాసులకు చుట్టుకుంది. పోటా పోటీగా ఇరు వర్గాల వ్యక్తులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసుకున్నారు. నగరంలోని 39 వ డివిజన్ 33 వ డివిజన్ సరిహద్దులో ఉన్న సాకరాసి కుంట బెల్ట్ షాపు వద్ద జరిగిన గొడవ కారణంగా వర్గాల మధ్య అధిపతి పోరుగా మారి కత్తులతో గాయాలయ్యే వరకు వెళ్ళింది. సాకరాకుంట ఎస్సీ కాలనీ వ్యక్తులు, మరోవైపు ఎస్టి కాలనీకి సంబంధించిన వ్యక్తులు బొడ్రాయి గద్దల వద్ద చేరుకొని దాడి చేయడం సామాజిక మాధ్యమాల్లో సంచలనం సృష్టించాయి. జరిగిన ఇరువర్గాల



మధ్య గొడవకు బొడ్రాయి కమిటీ నిర్వాహకులకు ఎలాంటి సంబంధం లేదని సభ్యులు వివరణ ఇచ్చారు. బొడ్రాయి కమిటీ రెండు వర్గాలుగా విడిపోయి మద్యం మత్తులో దాడి చేసుకున్నారన్న సామాజిక మాధ్యమాల్లో వస్తున్న ఆరోపణలు సత్యదూరమని బొడ్రాయి కమిటీ నిర్ధారించింది. రెండు వర్గాల వ్యక్తులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో ఫిర్యాదు తీసుకున్న మిల్స్ కాలనీ పోలీసులు విచారణ అనంతరం నిందితులపై కేసులు నమోదు చేసి చట్టరీత్య చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ప్రో కబడ్డీ లీగ్‌లో టాకిల్ ఆఫ్ ద మ్యాచ్ చెక్కులు అందజేసిన చదువు మహిపాల్ రెడ్డి

### సుజిత్ కు చెక్కు అందజేస్తున్న మహిపాల్ రెడ్డి




మొగుళ్ల పల్లి అక్టోబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య ): ప్రో కబడ్డీ లీగ్ మ్యాచ్లో టాకిల్ అఫ్ ది మ్యాచ్ లో ప్రతిభ కనబరిచిన ప్లేయర్స్ కు 50వేల చెక్కులను శ్రీరామ్ ఫైనాన్స్ సంస్థ తెలంగాణ ప్రతినిధి చదువు మహిపాల్ రెడ్డి అందజేశారు. మంగళవారం జరిగిన మ్యాచ్లో ఆయన పాల్గొని ప్లేయర్స్ కు యూపీ యోధా టీం నుంచి ఒకరికి 25000, జైపూర్ పింక్ పాంథర్స్ సుజిత్ సింగ్ కు 25000 వేల చొప్పున చెక్కును అందించారు. మొగుళ్ల పల్లి మండలంలోని ములకలపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు చదువు అన్నా రెడ్డి కుమారుడు చదువు మహిపాల్ రెడ్డి శ్రీరామ్ ఫైనాన్స్ సంస్థల ప్రతినిధిగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం జరిగిన మ్యాచ్లో శ్రీరామ్ సంస్థ తరపున ఆయన బహుమతి అందించడం పట్ల గ్రామ ప్రజలతోపాటు మండల ప్రజలు టీవీలో చూస్తూ చాలా ఆనందం వ్యక్తం చేశారు. మా గ్రామానికి చెందిన ముద్దుబిడ్డ ఇలాంటి కార్యక్రమంలో ముందుండి బహుమతి ప్రధానం చేయడం గర్వకారణం అన్నారు. ఆయన ఎక్కడ ఉన్నా ఏ సంస్థలో పనిచేసిన తమ గ్రామానికి వన్నెతెస్తున్నాడని ప్రజలు కొనియాడారు.

# ఉద్యమకారుల ఫోరమ్ మీడియా అధికార ప్రతినిధిగా మధుకర్



హసన్పర్తి, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య) : తెలం గాణ ఉద్యమకారుల ఫోరం హనుమకొండ జిల్లా మీడియా అధికార ప్రతినిధిగా హసన్ పర్తి మండలం అనంతసాగర్ గ్రా మానికి చెందిన రామంచ మధుకర్ నియమితుల య్యా రు. ఈ మేరకు ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ బుదవారం మధుకర్ కు నియా మక పత్రాన్ని అందజేశారు. మధుకర్ మలిదశ తెలంగాణ ఉద్యమంలో హసన్ పర్తి మండలంలో చురుకుగా, క్రియాశీలకంగా పని చేశారు. ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కొరకు తన వంతు సహకారాలు అందిస్తానన్నారు. తన నియమకాని సహకరించిన జిల్లా అధ్యక్షులు భాష బోయిన రవీందర్ యాదవ్, వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షుడు చిలువేరు రమేష్, హసన్ పర్తి మండల అధ్యక్షుడు బుర్ర రవీందర్ గౌడ్, ఉద్యమకారులకు మధుకర్ కృతజ్ఞతలు తెలిపారు.

# పోలీస్ ఇన్‌స్పెక్టర్ పై ఫోక్సో కేసు

### కేసు నమోదు చేసిన ఖాజీపేట ఇన్‌స్పెక్టర్ వై. సుధాకర్ రెడ్డి



వరంగల్ క్రైం అక్టోబర్ 23 సూర్య న్యూస్: నగరంలో ఓ మైనర్ బాలికపై అత్యాచార యత్నం కింద పోలీస్ ఇన్స్పె క్టర్ పై ఖాజీపేట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అ య్యింది. ఈ కేసుకు సంబంధిం చిన వివరాలు ఖాజీపేట ఇన్స్పెక్టర్ వై. సుధాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం వడ్డెపెల్లి ప్రశాంత్ నగర్లో ఓ ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో బాలికపై రవికుమార్ అనే సీఐ అత్యాచార యత్నం చేసాడని తెలిపారు. హత్యాచార యత్నంలో భాగంగా సీఐ చెర నుంచి అమ్మాయి తప్పించుకుని తల్లిదండ్రులకు విషయం చెప్పడంతో బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు చేశారు. పిర్యాదు మేరకు సదరు సీఐపై కేసు నమోదు చేసినట్లు ఖాజీపేట ఇన్స్పెక్టర్ వై. సుధాకర్ రెడ్డి తెలిపారు.






# బాలికలు క్రీడల్లోనూ రాణించాలి

## క్రీడలలో విద్యార్థినులకు బంగారు భవిష్యత్తు

## క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

కమలాపూర్ అక్టోబర్ 23 మేజర్ న్యూస్ సూర్య :హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రం మహాత్మ జ్యోతిబాపూలే బాలికల పాఠశాలలో నిర్వహిస్తున్న ఉమ్మడి వరంగల్ జిల్లా బాలికల అండర్ 17 క్రీడా పోటీలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం వాలీబాల్ ఆటను స్వయంగా ఆడి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ బాలికలు చదువుతోపాటు క్రీడారంగంలో కూడా ప్రతిభ కనబరచాలని, క్రీడలు శారీరక వ్యాయామంతో పాటు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని అలాగే క్రీడలలో మెరుగైన ప్రదర్శన కనబరిచిన వారికి స్పోర్ట్స్ కోటా కింద కూడా జాబ్ వచ్చే అవకాశాలు ఉన్నాయి కాబట్టి క్రీడలపై కూడా విద్యార్థినిలు ఆసక్తి కనబరచాలని వారికి సూచించారు. మన వరంగల్ జిల్లా నుంచి ఇంటర్నేషనల్ క్రీడా పోటీలకు ఎంపికైన క్రీడాకారిణిని స్ఫూర్తిగా తీసుకొని మీరు కూడా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా గొప్పగా రాణించాలని, ప్రతిభ ఉన్నవారికి ఏది అడ్డంకి కాదని, ప్రభుత్వాలు క్రీడలకు పెద్దపీట వేస్తున్నాయని కాబట్టి ఇటువంటి చక్కటి అవకాశాలను విద్యార్థినిలు సద్వినియోగం చేసుకొని జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని కలెక్టర్ ప్రావీణ్య ఆకాంక్షించారు. గతంలో కూడా మహాత్మ జ్యోతిబాపూలే బాలికల పాఠశాలలో కలెక్టర్ ఒకరోజు నిద్ర చేసి పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు భోజన సదుపాయాలు ఏ విధంగా ఉన్నాయో పూర్తి పరిశీలన చేసి, మరుసటి ఉదయం వారితో వాలీబాల్ ఆట కూడా ఆడి వారిని ఉత్తేజపరిచిన విషయం




విదితమే. ఉమ్మడి వరంగల్ జిల్లా బాలికల అండర్ 17 క్రీడా పోటీలలో 18 పాఠశాలలకు సంబంధించిన క్రీడాకారులు పాల్గొననున్నారని, ప్రతి పాఠశాల నుండి 35 మంది చొప్పున మొత్తం 630 మంది క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ జిల్లా అదనపు డైరెక్టర్ రామ్ రెడ్డి, కమలాపూర్ తహసిల్దార్ సురేష్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు, ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ లు, పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుటుంబ సమగ్ర సమాచార సేకరణ చేపట్టాలి

### బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్

### ప్రజాభిప్రాయ సేకరణ పై జిల్లా కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్

### నవంబర్ 2న హన్మకొండ కార్యాలయంలో ప్రజల నుండి విజ్ఞాపనలు సేకరించడం జరుగుతుంది




వరంగల్ ప్రతినిధి అక్టోబర్23 మేజర్ న్యూస్(సూర్య): ఎలాంటి వివాదాలకు తావు లేకుండా అన్ని వర్గాల ప్రజల సమగ్ర సమాచార సేకరణ చేయాలని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుండి అన్ని వర్గాల సమగ్ర కుటుంబ సమాచార సేకరణపై ఉమ్మడి జిల్లాల పరిధిలో నిర్వహించనున్న ప్రజాభి సేకరణపై జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.వరంగల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు.ఈ సమీక్షలో అన్ని వర్గాల కుటుంబ సమగ్ర సమాచార ప్రక్రియను సజావుగా, పారదర్శకంగా నిర్వహించడానికి నవంబర్ 2వ తేదీన హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వరంగల్ ఉమ్మడి జిల్లాకు చెందిన వివిధ వర్గాల ప్రజల నుండి గణనపై విజ్ఞాపనలు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.ఈ ప్రక్రియలో ప్రజల నుంచి వచ్చే అన్ని అభ్యంతరాలు,సూచనలు పరిగణలోకి తీసుకుని,కుటుంబ సమాచార సేకరణ ప్రక్రియలో ఆర్థిక,సామాజిక,రాజకీయ స్థితి గతులపై సమగ్ర సమాచారం సేకరించనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్లకు ఈ ప్రక్రియలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించి, నిష్పక్షపాతంగా సర్వే పూర్తి చేయాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ అన్ని కులాల ఆర్థిక,సామాజిక, రాజకీయ అంశాలపై నవంబర్ 2వ తేదీన హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కమిషన్ చైర్మన్ నిరంజన్ నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనే విధంగా ప్రజా ప్రతినిధులకు, మేధావులు,వివిధ కుల సంఘాల నాయకులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ సమావేశంలో బీసీ సంక్షేమ అధికారి పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

### వేగం కన్నం ప్రాణం మిన్న, ట్రాఫిక్ రూల్స్ పై ప్రజలకు అవగాహన కల్పించాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్23,మేజర్ న్యూస్(సూర్య):ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని,రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా నివారించగలిగితే మనుషుల ప్రాణాలు రక్షించడమే కాకుండా, కుటుంబాలను నిలబెట్టిన వారమవుతామని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి రోడ్డు భద్రత సమావేశం నిర్వహించారు. జాతీయ ,రాష్ట్ర రహదారులు, అలాగే ఇతర రహదారులపై ప్రమాదాలు సంభవించేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను పోలీసు , ఇంజనీరింగ్ అధికారుల సంయుక్త బృందాలు తనిఖీ చేసి సమర్పించిన నివేదిక ఆధారంగా, ప్రత్యేకించి పోలీసు అధికారుల సూచనలను మేరకు సంబంధిత శాఖలు తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. వర్షాల వల్ల గుంతలు పడిన అన్ని రహదారులను వెంటనే మరమ్మతులు చేయించాలని, అలాగే రహదారుల మలుపుల వద్ద ముళ్ళపొదలు, చెట్ల కొమ్మల వల్ల ప్రమాదాలు సంభవించేదుకు ఆస్కారం ఉన్న వాటిని గుర్తించి తొలగించాలని కలెక్టర్ సూచించారు. అలాగే జాతీయ రహదారులపై అనధికారిక రోడ్డు క్రాసింగ్ లను మూసివేయాలని, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే గ్రామాలలో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు షెడ్యూల్ తయారు చేయాలని, పోలీస్ కళాజాత, కళాజాత ద్వారా ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని ,కళాజాత తో పాటు, మెడికల్ బృందం ,పోలీస్, రెవెన్యూ ఇతర బృందాలతో గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలలో ఆటోలు, బస్సుల వివరాలు సేకరించి, ఆ సంఘాల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి రూల్స్ ప్రకారం ప్రయాణించుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథన్ కెకన్ మాట్లాడుతూ జిల్లాలో (20) బ్లాక్ స్పాట్స్ గుర్తించామని,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో



ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ,జాతీయ రహదారుల ఇంజనీరింగ్ అధికారులతో అన్ని రహదారులపై తనిఖీ నిర్వహించి ప్రమాదాలు సంభవించేందుకు ఆస్కారం ఉన్న ప్రదేశాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, సబ్ ఇన్స్పెక్టర్ల సహకారంతో స్పీడ్ బ్రేకర్లు, లైట్లు, స్టాపర్స్, రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, వీటన్నిటిని ఏర్పాటు చేసిన తర్వాత ప్రమాదాల సంఖ్య తగ్గిందని తెలిపారు.

జిల్లా మొత్తం కవర్ చేయడం ద్వారా బ్లాక్ స్పాట్స్ లో ప్రమాదాలను నివారించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఆర్ అండ్ బి ,పంచాయతీరాజ్, ఇతర శాఖల ఇంజనీరింగ్ అధికారులు రోడ్లపై ముళ్లపొదలు ,చెట్ల కొమ్మల వల్ల ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్నవి గుర్తించి వాటిని తొలగించాలని, అలాగే అవసరమైన చోట వెలుతురు ఉండేలా స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని, ప్రమాదాలు సంభవించినప్పుడు తక్షణమే చికిత్స అందించి ప్రాణాలు కాపాడేందుకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాలు సంభవించకుండా అవగాహన, ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, ఎంట్రీ, ఎగ్జిట్ ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు.పోలీస్, రహదారుల ఇంజనీరింగ్ అధికారులు సంయుక్త తనిఖీల సందర్భంగా గుర్తించిన బ్లాక్ స్పాట్స్ పై ప్రత్యేక చర్యలు తీసుకొని ప్రమాదాల నివారణకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు, స్థానిక సంస్థలు, రెవెన్యూ లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్,ఆర్అండ్బి ఈఈ భీమ్లనాయక్, డీఆర్వో జైపాల్ రెడ్డి, ఆర్డిఓ సాయి కిరణ్, డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ వెంకట రమణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మురళీధర్, మున్సిపల్ డిఈ ఉపేందర్, నేషనల్ హైవే డిఈ అమీర్, బషీర్ ,కలెక్టరేట్ ఏఓ పవన్ కుమార్, పాల్గొన్నారు.

## ఘనంగా రెబల్ స్టార్ హీరో ప్రభాస్ పుట్టినరోజు వేడుకలు

పరకాల, అక్టోబర్ 23, మేజర్ న్యూస్; పరకాల పట్టణంలోని స్థానిక జయ డీలక్స్ థియేటర్ లో బుధవారం రెబల్ స్టార్ హీరో ప్రభాస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. టౌన్ అధ్యక్షులు స్టూల్ మహి ఆధ్వర్యంలో డార్లింగ్ ప్రభాస్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు ప్రభాస్ కు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభాస్ ఫ్యాన్స్ మండల అధ్యక్షుడు ఏకు కిరణ్ మాట్లాడుతూ ప్రభాస్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కొనియాడారు . కార్యక్రమంలో రమేష్, అజయ్, రాజు ,శేఖర్, తిరుపతి తో పాటు అభిమానులు పాల్గొన్నారు.





## ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే డెంగ్యూ నివారణ

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సరోజ


చెన్నారావుపేట అక్టోబర్ 23 (సూర్య మేజర్ న్యూస్): సీజనల్ వ్యాధులు ముఖ్యంగా డెంగ్యూ లాంటి ప్రాణాంతక వ్యాధులు నివారించాలంటే ప్రజలు అప్రమత్తంగా ఉండి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సరోజ అన్నారు. బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మగ్దుంపురం గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ఆమె మాట్లాడారు. ప్రస్తుత సీజన్ లో వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని అన్నారు. ప్రజలు ఇంటి చుట్టూ ఉన్న వాడుకలో లేని వస్తువులను నిర్వీర్యం చేయాలని సూచించారు. వైద్య శిబిరంలో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి జ్వర పీడితుల నుండి రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో దోమల మందు పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ నంద, హెల్త్ సూపర్ వైజర్ రామేల్, వైద్య సిబ్బంది సురేందర్, మంజుల, రాణి, ఆశా కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల మండల కమిటీ అధ్యక్షునిగా రేగ రాజశేఖర్ ఎన్నిక




తాడ్వాయి అక్టోబర్ 23మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల మండల స్థాయి కార్యా వర్గ సమావేశం తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం జిల్లా అధ్యక్షుడు పిట్టల రవి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు.ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శుల మండల కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు.ఈ కమిటీలో మండల కమిటీ అధ్యక్షుడుగా రేగ రాజశేఖర్ (తాడ్వాయి ) ఉపాధ్యక్షులుగా కొర్నిబెల్లి సతీష్ (మేడారం) కార్యదర్శిగా సునీల్ (ఉరటం )లతోపాటు శారద,ప్రశాంత్,ధర్మేందర్ రమేష్ లతో మరో ఏడు మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఎన్నికైన రాజశేఖర్ మాట్లాడుతూ కార్యదర్శిల సమస్యలు పరిష్కరించుటకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన కార్యదర్శులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలంలోని పంచాయతీలు తదితరులు పాల్గొన్నారు.

### కొనయమాకులలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి జన్మదిన వేడుకలు



గీసుగొండ అక్టోబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య): మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిధర్ రావ్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ,మాజీ సర్పంచ్ డోలే చిన్ని రాధాబాయి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కొండా మురళీ జన్మదిన కేక్ ను కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు కర్ణకంటి రఘు,పీసాల రాజు, నూతన కుమార్ ,మేకల అజయ్,మార్గం నరసింహ స్వామి, ఎం.డి చాంద్ పాల్గొన్నారు.

# గ్రామాల్లో పైప్ లైన్ లీకేజీలు లేకుండా చూసుకోవాలి

### మిషన్ భగీరథ వరంగల్ సర్కిల్ ఇన్చార్జి ఎస్ఈ సురేందర్
### మంచినీటి సహాయకులకు శిక్షణ ప్రారంభం

చెన్నారావుపేట అక్టోబర్ 23 (సూర్య మేజర్ న్యూస్): గ్రామాల్లో మిషన్ భగీరథ పైప్ లైన్, నల్లాల లీకేజీలు లేకుండా చూసుకోవాలని మిషన్ భగీరథ వరంగల్ సర్కిల్ ఇన్చార్జి ఎస్ఈ సురేందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆశాజ్యోతి మండల సమైక్య సమావేశ మందిరంలో గ్రామాలలోని మిషన్ భగీరథ మంచినీటి సహాయకులకు నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. మొదటిరోజు గ్రామాలలోని నల్లాలు, పైప్ లైన్ లీకేజీల మరమ్మత్తులు, వాటి నిర్వహణపై అవగాహన కల్పించారు. అలాగే ప్రతిరోజు గ్రామాలలోని ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందేవిధంగా చూసుకోవాలన్నారు.అనంతరం మంచి నీటి సహాయకులకు శిక్షణకు సంబంధించిన మెటీరియల్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఇంట్రా నర్సంపేట డిఈ దేవేందర్ రెడ్డి, మిషన్ భగీరథ ఇంట్రా చెన్నారావుపేట ఏఈ రణధీర్, గ్రిడ్ ఏఈ వంశీ, మండల పంచాయతీ అధికారి శ్రీధర్ రాజు, మండల పరిషత్ సూపరిండెంట్ ఆయేషా పర్వీన్, పంచాయతీ కార్యదర్శులు, మంచి నీటి సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# నల్లగుంట గ్రామ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా



వెంకటాపూర్(రామప్ప) అక్టోబర్ 23 మేజర్ న్యూస్ సూర్య: మండలకేంద్రంలోని నల్లగుంట గ్రామం లో నెలకొన్న సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తా అని ములుగు సి ఐ శంకర్ అన్నారు. పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఎస్పీ శభరిష్ ఆదేశాల మేరకు బుధవారం నల్లగుంట గ్రామంలో వెంకటాపూర్ ఎస్ ఐ జక్కుల సతీష్ ఆధ్వర్యంలో పోలీసులు గ్రామ సభ ఏర్పాటు చేసి గ్రామస్తుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ గ్రామ సభకు ముఖ్య అతిథులుగా ములుగు సి ఐ శంకర్ హాజరు కాగా నల్లగుంట గ్రామస్తులు పాల్గొని గ్రామం లో నెలకొన్న సమస్యలను సి ఐ శంకర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ములుగు సి ఐ శంకర్ మాట్లాడుతూ. నల్లగుంట గ్రామస్తుల పిర్యాదు మేరకు గ్రామంలోని పంట పొలాల్లో వేలాడుతూ ఉన్న విద్యుత్ తీగలను విద్యుత్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో గుడుంబా, గుట్కా వంటి తదితర నిషేదిత మత్తు పదార్థాల నిషేదానికి చర్యలు చేపడుతామని అన్నారు. గ్రామంలలో ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మిన, కొనుగోలు చేసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అనంతరం విధి నిర్వహన లో అమరులైన పోలీసులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అంగన్వాడీ, ఆశ వర్కర్స్, ప్రజలు పాల్గొన్నారు.



## వాలి బాల్ క్రీడలలో రాష్ట్ర స్థాయికి ఎంపిక



తాడ్వాయి అక్టోబర్ 23మేజర్ న్యూస్ సూర్య : మండలం లోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల, కోడిశాలలో 10వ తరగతి విద్యార్థి సిద్దబోయిన సంజయ్ 17సంవత్సరాల వాలీ బాల్ లో ఉమ్మడి వరం గల్ జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థాయిలో నిలిపి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. గత ఆదివారం జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం హన్మకొండ లో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అండర్ 17 సంవత్సరాల బాల, బాలికల వాలీబాల్ క్రీడలు నిర్వహించారు.ఇందులో ములుగు జిల్లా బాలురు ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు.ఈ నెల 27 నుండి గోదావరిఖని లో నిర్వహించే రాష్ట్ర స్థాయి క్రీడలలో పాల్గొంటారు. ఎంపికైన విద్యార్థి సంజయ్ ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోలేం దేవదాస్, డిప్యూటీ వార్డెన్ చందా కోటేశ్వరరావు,ఆలం. జగపతిరావు,అజ్మీరా. రవీందర్,దేవులా సిద్దబోయిన చొక్కారావు,మొగుపల్లి. లక్ష్మయ్య, చెల కృష్ణ, రాళ్లపల్లి వెంకటేశ్వర్లు, అలెం అశోక్, కంటౌ. శేషగిరి,సొలం సాంబయ్య, జిగట భాస్కర్ అభినందించి బొకే,సాల్వతో ఘనంగా సన్మానించారు.

## సమ్మక్క సారలమ్మ హుండీల ఆదాయం 26.81 లక్షలు



తాడ్వాయి అక్టోబర్ 23మేజర్ న్యూస్ సూర్య: సమ్మక్క సారలమ్మ హుండీలను బుధవారం మేడారంలోని కళ్యాణ మండపంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి రాజేందర్ పూజార్ల సంఘం అధ్యక్షుడు జగ్గారావు,పోలీస్ బందోబస్తు నడుమ లెక్కించారు.గత మూడు నెలల హుండీల ఆదాయం 22 హుండీలను లెక్కించగా 26.81లక్షలు వచ్చింది. సమ్మక్క హుండీ ఆదాయం 13 లక్షల85319 సారలమ్మ హుండీ ఆదాయం 12 లక్షల 9392 పగిడిద్దరాజు హుండీ ఆదాయం 47331, గోవిందరాజు హుండీ ఆదాయం 39,519 మొత్తం26 లక్షల 81 వేల 640 వచ్చినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈవోరాజేంద్రం, దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ కవిత, సూపర్డెంట్ క్రాంతి కుమార్, జగదీష్,రాజేశ్వరరావు, రఘుపతి,మధు, వీరన్న ,పూజార్ల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు,చందా రఘుపతి,కాక కిరణ్, దెబ్బగట్ల గోవర్ధన్, సిద్ధబోయిన మునిందర్, కొక్కర కృష్ణ, కాక సారయ్య,కాక ఎంకన్న, సిద్ధబోయిన స్వామి,కాక యువరాజు తదితరులు పాల్గొన్నారు.

# కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేయూత కార్యక్రమం

వెంకటాపురం నూగూరు అక్టోబర్ 23 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలం కేంద్రంలోని కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 300 కుటుంబాలకు నిత్యవసర సరుకులు కాఫేడ్ సంస్థ నుండి పంపిణీ చేయడం జరిగింది కూరగాయలు దుప్పట్లు టవల్స్ బియ్యం నూనె సరుకులు కాపేడ్ సంస్థ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి కుమార్. ఎస్సై కొప్పుల తిరుపతి రావు కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ డెరైక్టర్ లూర్థురాజు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా సి ఐ బండారి కుమార్ మాట్లాడుతూ కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ చేసే పనులను అభినందించారు కాఫేడ్ సంస్థ మరెన్నో ఇలాంటి కార్యక్రమాలు చేయాలని



కోరడం జరిగింది. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో సఖి గురించి ప్రజలకు అవగాహన కల్పించడం అభినందనీయం అని తెలిపారు.ములుగు జిల్లా సఖి విభాగం కల్పన మాట్లాడుతూ సఖి గురించి ప్రజ లకు వివరించడం




జరిగింది. మహిళలకు ఏ సమస్యవున్న వారిని సంప్రదించాల్సినదిగా తెలిపారు. బాలల పరిరక్షణ విభాగం నుంచి ఎల్సిపిఓ సంజీవ్ మాట్లాడుతూ మహిళలకు అనేక చట్టాలున్నా గ్రామంలో ముఖ్యంగా ఏజెన్సీ లో బాల్య వివాహాలు జరగకుండా ఉండాలని అలాగే కుటుంబంలో ఆడపిల్లలను జాగ్రత్తగా కాపాడుకోవాలని ఈ సమావేశంలో తెలియజేయడం జరిగింది ఈ



కార్యక్రమంలో కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ డెరైక్టర్ లూర్థురాజు వారి సిబ్బందిని అభినందించారు. వారు ఈ సంస్థకు చేస్తున్న సేవలకై వారిని సి ఐ కుమార్ చేతులమీదుగా సత్కరించారు. కాంగ్రెస్ నాయకులు చిడెం శివ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో కేఫెడ్ సంస్థ వుండటం వలన చాలా అభివృద్ధి జరుగుతుందని సంస్థను అభినందించడం జరిగింది.వెంకటాపురం చర్చ్ ఫాదర్ మాట్లాడుతూ కుల మత భేదాలు లేకుండా మానవత్వం తో ఒకరికి ఒకరు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో కోఆర్డినేటర్స్. గొంది కామేష్ గొంది హనుమంత్. యూనిమేటర్స్ ప్రశాంత్ నరేష్ ప్రసాద్ భాస్కర్ స్వరూప పద్మ ఉష ఇందిరా రమాదేవి సుజల కల్పన సంజీవ్ పత్రిక విలేకరులు. మీడియా సిబ్బంది పాల్గొనడం జరిగింది

# ప్రజావాణి పిటిషన్ ను పట్టించుకోని పోలీసు అధికారులు

### 20 నెలలుగా పలు పోలీసు స్టేషన్ల చుట్టూ బాధితుడి ప్రదక్షిణలు

### ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరుతున్న బాధితుడు బర్ల పూర్ణచందర్

చెన్నారావుపేట అక్టోబర్ 23 (సూర్య మేజర్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా ప్రభుత్వంలో ప్రజల బాధలు తెలుసుకొని సత్వర న్యాయం చేయడానికి వీలు కల్పించే ఉద్దేశంతో సిఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ప్రజావాణి అనే బృహత్తర కార్యక్రమం మొదలు పెట్టాడు. కాని కొందరు అధికారుల ఉదాసీన వైఖరి వల్ల ఈ కార్యక్రమం నీరు కారిపోతుందని స్పష్టంగా చెప్పవచ్చు.వివరాల్లోకి వెళ్తే చెన్నారావుపేట మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన బర్ల పూర్ణచందర్ 2022వ సంవత్సరంలో సాయి గీతం చిట్ ఫండ్స్ కంపెని నర్సంపేట బ్రాంచ్ నందు రూ.10 లక్షల చిట్టి వేశాడు.ఆ చిట్టిలో దాదాపు రూ.1 లక్ష 50 వేలు కట్టాక ఆ సంస్థ ఆ గ్రూప్ లో సభ్యులు లేరని గ్రూప్ తొలగించడం జరిగింది. సదరు సంస్థ డైరెక్టర్ గజ్జి జితేందర్ అట్టి డబ్బులను వెనక్కి తిరిగి ఇస్తామని తెలిపి పలుమార్లు వారి ఆఫీసు చుట్టూ తిప్పించుకుంటూ ఇబ్బంది పెట్టడంతో 28 జనవరి 2023 రోజున పిటిషన్ నం 123/2023 తో నర్సంపేట టౌన్ పోలీస్ స్టేషన్ కి ఆన్ లైన్ ద్వారా పిటిషన్ ఇవ్వడం జరిగింది. అప్పటి సిఐ పులి రమేష్ సరిగ్గా విచారణ జరిపించకపోవడంతో ప్రజావాణి ఆన్ లైన్ పోర్టల్ ద్వారా 12 ఫిబ్రవరి 2023 రోజున పిటిషన్ నం డబ్ల్యూ జి ఆర్ సి పి/ఇ/2023/00002 ద్వారా ఇవ్వడం జరిగింది. అంతేకాక నేరుగా కూడా అప్పటి కమిషనర్ రంగనాథ్, ప్రస్తుత కమిషనర్ అంబర్ కిషోర్ ఝుకు కూడా నేరుగా పలుమార్లు పిటిషన్ ఇవ్వడం జరిగిందని తెలిపాడు. వారు విచారణ నిమిత్తం వివిధ పోలీసు స్టేషన్ లకు వెళ్లి కలవమని చెప్పడం జరిగింది కాని ఏ అధికారి కూడా సదరు చిట్ ఫండ్ కంపెని నిర్వహకుల మీద ఇప్పటివరకు ఎలాంటి



కేసు నమోదు చేయలేదు. కొత్త ప్రభుత్వం వచ్చాక ప్రజావాణి ద్వారా మళ్ళీ వరంగల్ సీపీకి నేరుగా కలిసి పిటిషన్ నం డ బ్ల్యూ ఆర్ ఎల్ యు/ ఎస్పీ డబ్ల్యూ జి ఎల్ యు/191223/01194 ద్వారా మళ్ళీ పిటిషన్ ఇవ్వడం జరిగింది. ఇటీవల పెండింగ్ లో ఉన్న గ్రీవెన్స్ పిటిషన్ విచారణ లో భాగంగా నర్సంపేట ఏ సి పి కిరణ్ కుమార్ నేరుగా విచారించి నర్సంపేట టౌన్ సిఐ రమణమూర్తికి సదరు చిట్ ఫండ్ కంపెని నిర్వాహకుల మీద కేసు నమోదు చేయమని అదేశించినప్పటికి నేటికీ సదరు నిర్వాహకుల మీద కేసు నమోదు చేయక పోవడం చిట్ ఫండ్ కంపెని, పోలీసు అధికారుల మధ్య అనుబంధానికి తార్కాణం గా కనిపిస్తుందని ఆరోపించాడు. చిట్ ఫండ్ కంపెని మీద చీటింగ్, చిట్ ఫండ్ నియమాల ఉల్లంఘన క్రింద పలు సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసే అవకాశం ఉన్నప్పటికి పోలీసుల ఉదాసీన వైఖరి వల్ల తీవ్రంగా నష్టపోతున్నట్లు తెలిపాడు. ఇలా పోలీసుల వ్యవహార శైలిని ఆసరా చేసుకొని సదరు చిట్ ఫండ్ నిర్వాహకులు కూడా విచ్చల విడిగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. అందుకే వేయిలల్లో చిట్ ఫండ్ కంపెనీల బాధితులు ఉన్నప్పటికి ఒక్క కేసు కూడా నమోదు కాకపోవడం పోలీసుల నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతుందని అధికారులు ప్రజల పిటిషన్ లు పట్టించుకోకపోవడం వల్ల ప్రజలు ఆత్మహత్యలను మార్గంగా ఎంచుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశాడు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి చిట్ ఫండ్ కంపెనీ మీద తగిన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని బాధితుడు బర్ల పూర్ణచందర్ వేడుకుంటున్నాడు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ అందజేత

చిట్యాల, అక్టోబర్ 23 మేజర్ న్యూస్: మండలంలోని చింతకుంట రామయ్య పల్లి గ్రామానికి చెందిన పర్లపల్లి కుమార్ కు చెందిన సెల్ ఫోన్ ను బుధవారం స్థానిక ఎస్సై శ్రావణ్ కుమార్ అందించారు. పర్లపల్లి కుమార్ పని నిమిత్తం కాజీపేటకు వెళ్తున్న సమయంలో మార్గ మధ్యలో అతనికి చెందిన ఒప్పో మొబైల్ ఫోను పోగొట్టుకొని చిట్యాల పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోను గుర్తించి బుధవారం బాధితుడు పర్లపల్లి కుమార్ కి అప్పగించారు. ఈ కార్యక్రమంలో



ట్రైనీ ఎస్ఐలు మహేష్, రాజశేఖర్, కానిస్టేబుల్ లాల్ సింగ్ ఉమెన్ కానిస్టేబుల్ కోమల, మమత పాల్గొన్నారు.

# జోనల్ స్థాయి క్రీడా పోటీల విజేతలకు అభినందనలు



వర్ధన్నపేట అక్టోబర్ 23 (మేజర్ న్యూస్ సూర్య ): వర్ధన్నపేట మండలంలోని కట్రియాల గ్రామంలో గతనెల సెప్టెంబర్ 28,30 తేదీల్లో జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో జరిగిన అండర్ 14,17 సం,, కోకో కబడ్డీ వాలీబాల్ కేటగిరి వర్ధన్నపేట జోనల్ స్థాయి సెలక్షన్ కమ్ టోర్నమెంట్ వివిధ క్రీడా పోటీలలో గెలుపొందిన 12మంది కట్ర్యాల పాఠశాల విద్యార్థులు ఈ నెల 29,30 తేదీల లో , ఓ సిటీ స్టేడియం వరంగల్ నందు జరిగే జిల్లా స్థాయి టోర్నమెంట్ల లో పాల్గొంటున్న సందర్భంగా స్కూల్ ప్రధానోపాధ్యాయులు మరియు వర్ధన్నపేట ఎంఈఓ ఎం. శ్రీధర్ పాఠశాల ఏఏపిసి చైర్మన్ కేతమ్మ , ఎస్ జి ఎఫ్ ఐ వర్ధన్నపేట జోనల్ కార్యదర్శి జి సోమన్న పిడి స్కూల్ టీచర్లు విద్యార్థులను అభినందించారు,

# కళాశాల విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి



చిట్యాల, అక్టోబర్ 23 మేజర్ న్యూస్: కళాశాల విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ అసంగాకిక కార్యకలాపాలకు దూరంగా ఉంటూ సమాజ సేవ చేయాలని కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి భూపాలపల్లి షీ టీం ఎస్సై ఖాన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ప్రిన్సిపాల్ బి శ్రీదేవి అధ్యక్షతన విద్యార్థులకు షీ టీం భూపాలపల్లి జిల్లా ఆధ్వర్యంలో అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బి శ్రీదేవి షీ టీం ఎస్సై ఖాన్ లు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటూ రాణించాలన్నారు. సంఘ విద్రోహ చర్యలకు పాల్పడ కుండా సహచర విద్యార్థినుల పట్ల మర్యాదతో కలిసి ఉండాలని చెప్పారు. ఇంటర్మీడియట్ అనేది విద్యార్థులలో కీలకమైన దశ కావున ఈ దశలో విద్యార్థులు అప్రమత్తతో మెలగాలని, విద్యార్థినిలు కూడా బాధ్యతతో మె గాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి షీ టీం సిబ్బంది, లెక్చరర్లు కర్ణాజీ విద్యార్థులు పాల్గొన్నారు.


# అధికారులందరూ బాధ్యత యుతంగా పనిచేయాలి

### జిల్లా ప్రజా పరిషత్ మండల ప్రజా పరిషత్ పదిహేనవ ఆర్థిక సంఘం పనుల పర్యవేక్షణ అదనపు కలెక్టర్ ఎల్ విజయలక్ష్మి



టేకుమట్ల అక్టోబర్ 23 మేజర్ న్యూస్ సూర్య : మండలంలో పనిచేస్తున్న అన్ని శాఖల అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ఎల్ విజయలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్,జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి ఎల్ విజయలక్ష్మి టేకుమట్ల గ్రామంలో పది హేనవ ఆర్థిక కమిషన్ నిధుల ను 2022.23 - 2023. 24 ఆర్థిక సంవత్సరం లో జిల్లా పరిషత్ నిధులు ద్వారా చేపట్టిన పనులను పర్యవేక్షించినారు. అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బందితో అదనపు కలెక్టర్ ఎల్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమం గృహ జ్యోతి గృహలక్ష్మి పథకాల సంబంధించి మండలంకు వచ్చే లబ్ధిదారుల సమస్యలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ ద్వారా పూర్తి చేయాలని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో రైతులకు అవసరమగు పండ్ల పెంపకం , జాబ్ కార్డు ఉన్నవారికి కరువు పనులు కల్పించాలని, గ్రామాలలో పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని మండల పంచాయతీ అధికారి జి సురేష్ ని అదనపు కలెక్టర్ ఎల్ విజయలక్ష్మి ఆదేశించారు . గ్రామాలలో మిషన్ భగీరథ ద్వారా నీటి ఎద్దడి లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఎలాంటి సమస్య వచ్చిన ఉన్నతాధికారుల దృష్టికి తెలియపరచాలని సహాయక ఇంజనీర్ అధికారి సుర్లపు హరీష్ కి సూచనలు సలహాలు ఇచ్చారు . అలాగే ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం, టేకుమట్ల నందు సందర్శించినారు. ప్రతి బుధవారం చిన్న పిల్లలకు ఇచ్చే వ్యాక్సిన్ ఇతర టీకాల విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రస్తుతం సీజనల్ వ్యాధితో చాలామంది జ్వరాలతో బాధపడుతున్నరని వారిని గుర్తించి మందులు ఇవ్వాలని ఏఎన్ఎంలకు ,ఆశా కార్యకర్తలకు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పనస అనిత, మండల పంచాయతీ అధికారి జి సురేష్, గ్రామీణ నీటి సహాయక ఇంజనీర్ ఎస్. హరీష్, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఏపీవో టి మాధవి, ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# మృతుల కుటుంబాలకు బిఆర్ఎస్ నాయకుల పరామర్శ

చిట్యాల, అక్టోబర్ 23 మేజర్ న్యూస్: మండలంలోని పలు గ్రామాలలో మృతి చెందిన మృతుల కుటుంబాలను బుధవారం మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ టిఆర్ఎస్ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ లు పరామర్శించారు. ముచినిపర్తి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఇంగిలి నర్సింగారావు తండ్రి ఇంగిలి లాలయ్య సంవత్సరీక కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే గ్రామానికి చెందిన ఫీల్ అసిస్టెంట్ పసరగొండ రమేష్ , మండల కేంద్రానికి చెందిన హోంగార్డు ముత్యాల మొగిలి, సాంబయ్య తండ్రి ముత్యాల నర్సయ్య చైన్ పాక గ్రామానికి చెందిన మహిళా సంఘం సిఏ గుర్రం రామస్వామి కుమారుడు గుర్రం రాహుల్ కుటుంబాలను పరామర్శించి మృతి చెందిన వారి చిత్రపటాలకు నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిట్ట సురేష్, ఏరుకొండ రాజేందర్ గౌడ్, బానోత్ శ్రీను నాయక్, దామెర రాజు, నోముల నాగరాజు వలబోజు నరేష్, గుండెకారి రాజు, సాంబయ్య, రాములు, రాయకొమురు, రమేష్, బొజ్జాపెల్లి వినోద్, పొన్నాల శశి తదితరులు ఉన్నారు.



## వైకుంఠధామం వద్ద శివుడు, కాటి కాపరి విగ్రహాల ఏర్పాటు



చెన్నారావుపేట అక్టోబర్ 23 (సూర్య మేజర్ న్యూస్): మండల కేంద్రంలోని వైకుంఠధామం వద్ద శివుడు, కాటి కాపరి విగ్రహాలను ప్రతిష్టించారు. బుధవారం చెన్నారావుపేట గ్రామానికి చెందిన కుసుమ నరేందర్ తన తల్లిదండ్రులు కుసుమ రాములు-మల్లికాంబ దంపతుల జ్ఞాపకార్థం శివుడు, కాటి కాపరి సత్యహరిశ్చంద్రుల విగ్రహాలను ఏర్పాటు చేశాడు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి, సిద్దార్థ విద్యా సంస్థల చైర్మన్ గోపాల్ రెడ్డి, జున్నుతుల మహేందర్ రెడ్డి, జాగృతి పాఠశాల కరస్పాండెంట్ ఈగ సత్యనారాయణ, మాజీ జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, కోరె కుమారస్వామి, ములుక సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అతివేగంతో బైకు ను ఢీ కొట్టిన టిప్పర్.. దంపతులకు గాయాలు

### టిప్పర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి-గ్రామస్తులు

భీమదేవరపల్లి అక్టోబర్ 23 మేజర్ న్యూస్ : మట్టి దందా చేస్తూ గ్రామాలలో అధిక వేగంతో టిప్పర్లను నడుపుతూ బైకును అతివేగంగా వచ్చి ఢీ కొట్ట గా దంపతులకు తీవ్ర గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. గురువారం మండలంలోని భీమదేవరపల్లి క్రాస్ రోడ్డు వద్ద అతివేగంగా అజాగ్రత్తగా మట్టి లారీ బైక్ పై వెళుతున్న దంపతులను ఢీకొట్టగా దంపతులకు తీవ్ర గాయాలు కావడంతో వారిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు.మల్లంపల్లి గ్రామానికి చెందిన మేకల కొమురయ్య, అతని భార్య జయ బైక్ పై ముల్కనూరుకు వెళ్తున్నారు. వెనుకనుండి మొరం లోడుతో వస్తున్న టిప్పర్ అతివేగంగా వచ్చి ఎదురుగా వెళ్తున్న బైక్ ను తప్పించబోయి టిప్పర్ బోల్తా పడి టిప్పర్ వాహనం బైక్ కు తగలడంతో దంపతులు కింద పడి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు 108కు సమాచారం ఇవ్వగా కొమురయ్య, జయలను అత్యవసర చికిత్స నిమిత్తం హుస్నాబాద్ కు తరలించారు. కొమురయ్య కు చేయి విరగగా, అతని భార్య జయ తలకు తీవ్ర గాయమైంది. పరిస్థితి విషమంగా ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. ములుగునూర్ హుస్నాబాద్ రోడ్డుపై గత కొన్ని నెలలుగా 24 గంటలు నిర్విరామంగా, అతివేగంగా, అజాగ్రత్తగా టిప్పర్ వాహనాలు నడుస్తున్న గతంలో ఎంతోమంది ఫిర్యాదు చేసిన సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. అతివేగంగా నడుపుతున్న నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## ముల్కనూర్ గ్రామీణ పరపతి సంఘంలో పత్తి కొనుగోలును ప్రారంభించిన జనరల్ మేనేజర్



భీమదేవరపల్లి అక్టోబర్ 23 మేజర్ న్యూస్ : భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ లో పత్తి కొనుగోలు ప్రారంభం ములుకనూరు సహకార గ్రామీణ పరపతి మరియు మరియు మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్ కాటన్ జిన్నింగ్ మిల్లు ఆవరణలో బుధవారం నాడు పత్తి కొనుగోలును సంఘ జనరల్ మేనేజర్ యం. రాం రెడ్డి ప్రారంభించారు, పత్తి తేమ శాతము 8% నుండి 12% వరకు, వరంగల్ మార్కెట్ ధరకు లోబడి, నగదు క్రింద మరియు సభ్యులకు అప్పుల క్రింద ఖరీదు చేయబడునని తెలిపినారు. ఈ కార్యక్రమములో సంఘ ఉపాధ్యక్షుడు కడారి ఆదాం మరియు సంఘ కార్యవర్గ సభ్యులు మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ వరి ధాన్యం సేకరణకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి

**జిల్లా వ్యాప్తంగా 178 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు**

**రైతుల సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు**

**సన్న రకం ధాన్యానికి 500 మద్దతు**

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

ములుగు, సూర్యప్రతినిధి అక్టోబర్ 23 (మేజర్ న్యూస్): ఖరీఫ్ 2024-25 వరి ధాన్యం సేకరణకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వానాకాలం 2024 -25 ధాన్యం కొనుగోళ్ల పై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం మద్దత్తు ధర క్వింటాల్ గ్రేడ్ -ఎ రకానికి రూ 2320 సాదారణ రకానికి రూ.2300 సన్న రకానికి అదనంగా 500 రూపాయలు చెల్లించడం జరుగుతుందని అన్నారు. కొనుగొలు కేంద్రాల యందు సన్న ధాన్యం, దొడ్డు ధాన్యం వేరు వేరుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, కొనుగోలు కేంద్రంలో సన్న దాన్యం నింపు గొనె సంచులకు ఎర్ర దారం తో కుట్టి వేయాలని, ఎస్ అనే అక్షరం ముద్రించాలని, దొడ్డు దాన్యం నింపు గొనె సంచులకు ఆకుపచ్చ దారం తో కుట్టి వేయాలని, సన్న దాన్యం దొడ్డు దాన్యం వేర్వేరు లారీలలో నింపి రైస్ మిల్లులకు రవాణా చేయాలనీ తెలిపారు. జిల్లాలో మొత్తం 178 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, అందులో 162 సన్నరకం ధన్యం కొనుగోలు కేంద్రాలు, మిగతావి దొడ్డు రకం ధన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రెండు ఒకే కేంద్రం లో కొనుగోలు చేయడం కుదరదని అన్నారు. వరి ధాన్యం సేకరణ కేంద్రాల వద్ద త్రాగునీరు, టెంట్లను ఏర్పాటు చేయాలని అన్నారు. వరి సేకరణ కేంద్రాల్లో వ్యవసాయ శాఖ అధికారులు, పౌరసరఫరాల







అధికారులు సమన్వయంతో సమిష్టిగా పనిచేసి వరి ధాన్యం సేకరణ సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం సేకరణ కేంద్రాల్లో తేమ మిషన్లు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని, గోనె సంచులు సమృద్ధిగా అందుబాటులో ఉండే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అన్ని నియమ నిబంధనలను పాటిస్తూ, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగ కుండ వరి దాన్యం సేకరణ జరగాలని అన్నారు.

ఈ సందర్భంగా వరి కొనుగోలు కేంద్రాలలో సన్న రకం, దొడ్డు రకం ఏ విదంగా గుర్తించాలనే విధానం అవగాహన కల్పించారు. కొనుగోలు కేంద్రాలు ప్రభుత్వ నిర్దేశించిన ఎఫ్ఎక్యూ ప్రమాణాలను అనుసరించి కొనుగోలు చేయాలని రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో ఏమైనా అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొనుగోలు విషయంలో, మిల్లులకు ధాన్యం తరలించే అంతవరకు ఏమైనా సమస్యలు ఎదురైతే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ వానాకాలం ధాన్యం కొనుగోలులో ఏవైనా సమస్యలు తలెత్తిన రైతులు లేదా ఇతరులు ఈ కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన, 24 గంటలు పని చేసే ఫోన్ నెంబర్ 9347416178 నంబర్ కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని కలెక్టర్ తెలిపారు. రాష్ట్రస్థాయిలో సైతం ధాన్యం సేకరణ, కొనుగోలు కు సంబంధించి ఫిర్యాదుల స్వీకరణకు రాష్ట్రస్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, రాష్ట్రస్థాయి కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1967 లేదా 180042500333 నంబర్ కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు, జిల్లా కోపరేటీవ్ అధికారి సర్దార్ సింగ్, డి సి ఎస్ ఓ షా ఫైజుల్ హుస్సేనీ, డిఎంసిఎస్ రాంపతి, ఎఫ్ సి ఐ డివిజనల్ మేనేజర్ ప్రకార్ వర్మ జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, ఎంవిఐ కిషోర్ బాబు, ఎల్డి ఎం జయ ప్రకాష్,తహసీల్దార్లు, ఐకెపి జిసిసి లీగల్ మెట్రాలజీ కార్మిక శాఖ రవాణా శాఖ రైస్ మిల్లర్లు ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు వివిధ సెంటర్ ఇన్చార్జిలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజాపక్షం రిపోర్టర్ కు రాష్ట్ర ఉత్తమ అవార్డు



చిట్యాల అక్టోబర్ 23 మేజర్ న్యూస్:సమాజానికి ఉపయోగపడే విధంగా వార్తా కథనాలను విలేకరులందరూ రాయాలని ప్రజాపక్షం ఆరవ వార్షికోత్సవ సభలో పలువురు వక్తలు అన్నారు. హైదరాబాద్ లోని బండ్ల గూడలో గల నవచేతన విజ్ఞాన సమితి కార్యాలయంలో మంగళవారం జరిగిన ప్రజా పక్షం వార్షికోత్సవ సభకు నవ చేతన విజ్ఞాన సమితి చైర్మన్, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి అద్యక్షత వహించగా ప్రముఖ పాత్రికేయులు కె రామచంద్రమూర్తి, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగారాష్ట్రవ్యాప్తంగా ఉత్తమ కథనాలు, స్టోరీస్ రాసినందుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం ప్రజాపక్షం రిపోర్టర్ కాట్రేవుల ఐలయ్య యాదవ్ కు రాష్ట్ర ఉత్తమ ద్వితీయ బహుమతిని వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాపక్షం ఎడిటర్ సుబ్బారావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, నవ చేతన విజ్ఞాన సమితి కార్యదర్శి బి ఎస్ ఆర్ మోహన్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ బొమ్మగాని కిరణ్ కుమార్, యాడ్స్ జనరల్ మేనేజర్ మదన్, ఉమ్మడి జిల్లా బ్యూరో తోట సుధాకర్, భూపాలపల్లి జిల్లా స్టాపర్ చెరుకు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

### విధులకు ఆటంకం కలిగించిన వారిపై కేసు నమోదు

కాటారం ,అక్టోబర్ 23, మేజర్ సూర్య న్యూస్: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు కాటారం ఎస్సై అభినవ్ పేర్కొన్నారు.కాటారం మండల కేంద్రానికి చెందిన కిరణ్, సంతోష్, రాజవర్ధన్, ముద్దులపల్లి కి దుర్గారావు లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తో పాటుగా డ్యూటీ డాక్టర్ పట్ల అసభ్యంగా వ్యవహరించినందుకు నలుగురు పై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై అభినవ్ తెలిపారు.

## మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు జన్మదిన వేడుకలు



హసన్పర్తి ,అక్టోబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య) : కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు వద్ద ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనార్టీ విద్యార్థి సంఘం నాయకుల ఆధ్వర్యంలో బుధవారం మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి డెలికేట్ మెంబర్ నల్గొండ రమేష్ గారు పాల్గొని కేక్ కటింగ్ చేయడం జరిగింది. కొండా మురళీధర్ రావు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కొండా మురళి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

స్టేషన్ ఘనపూర్,(చిల్పూర్) అక్టోబర్ 23,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా చిల్పూర్ మండలం ఫతేపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకంలో రైతులను మోసం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గూగులోతు మధు నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం కొనుగోలు కేంద్రం వద్ద రైతులతో కలిసి మధు నాయక్ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను తూకంలో మోసం చేస్తూ వారికిరాష్ట్ర ప్రభుత్వం అందించే గిట్టుబాటు ధర లేకుండా చేస్తూ మధ్య దళారులు లక్షల రూపాయలు దండుకుంటున్నారని మండిపడ్డారు.అధికారులు వెంటనే స్పందించి బ్రోకర్లపై చర్యలు తీసుకోవాలని మధునాయక్ డిమాండ్ చేశారు.



## బ్యాంక్ ఆఫ్ బరోడా నూతన బ్రాంచ్ కార్యాలయం ప్రారంభోత్సవానికి జిల్లా ఎస్పీ



మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య):-మహబూబాబాద్ పట్టణంలో బ్యాంక్ ఆఫ్ బరోడా నూతన బ్రాంచ్ని కార్యాలయాన్ని బుధవారం ప్రారంబించిన జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్. ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జనరల్ మేనేజర్ రితీష్ కుమార్, ఆర్.ఏం.చంద్ర శేఖర్, సిబ్బంది, పట్టణ ప్రముఖులుతదితరులు పాల్గొన్నారు.

## పి ఆర్ టి యూ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓటు నమోదుపై అవగాహన

**-జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి**

**-మండల ప్రధాన కార్యదర్శి రఘు**






దంతాలపల్లి అక్టోబర్23 (మేజర్ న్యూస్ సూర్య): మండల పి ఆర్ టి యూ కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదుపై అవగాహన,మరియు పి ఆర్ టి యూ సభ్యత్వాల నమోదు కార్యక్రమం దంతాలపల్లి, పెద్దముప్పారం పలు పాఠశాలలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండల ప్రధాన కార్యదర్శి గొడిశాల రఘుఅధ్యక్షతన జరిగగా ఈ కార్యక్రమం జడ్పీహెచ్ఎస్ దంతాలపల్లి పాఠశాలలో ముఖ్య అతదిగా పాల్గొన్న సంఘము జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల సతీష్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు తప్పక ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలని కోరారు ఓటు నమోదు పై అవగాహన కల్పించారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు మాధవ రెడ్డి , మండల ప్రధాన కార్యదర్శి గొడిశాల రఘు గారు, రాష్ట్ర అసోసియేట్ అద్యక్షులు ప్రభాకర్ రెడ్డి,చీకటి వెంకన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు బీరవెల్లి మహేందర్ రెడ్డి,మండల అసోసియేట్ అధ్యక్షులు మధుకర్ రెడ్డి, సీనియర్ సభ్యులు జోగి వెంకన్న ,జీడికంట శ్రీనివాస్,ఆగయ్య పాల్గొనడం జరిగింది

# చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ గోడ పత్రిక ఆవిష్కరణ

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య):-జన విజ్ఞాన వేదిక మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ - 20 24 కు సంబంధించిన గోడ పత్రిక మహబూబాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ డేవిడ్ చే బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సాహితీ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరము కూడా ఈ చెకిముఖి సైన్స్ టాలెంట్ టెస్ట్ ను పాఠశాల స్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయి మరియు రాష్ట్రస్థాయి ఇలా నాలుగు దశలలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ పరీక్షలో పాల్గొనడం వల్ల విద్యార్థినీ, విద్యార్థులలో సైన్స్ పట్ల అభిరుచి మరియు శాస్త్రీయ దృక్పథం పెంపొందుతుందని తెలియజేశారు. కనుక ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలలో చదువుతున్నటువంటి 8వ, 9వ, 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులను పాల్గొనే విధంగా చూడాలని కోరారు. జిల్లాలోనిహాప్రభుత్వ మరియు ప్రైవేటు అన్ని పాఠశాలల ప్రధానాచార్యులు మరియు యాజమాన్యాలు సహకారించాలని కోరారు. ప్రధాన కార్యదర్శి చొప్పరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పరీక్షను మొదట పాఠశాల స్థాయి నవంబర్ 07న, ఆ తర్వాత మండల స్థాయి నవంబర్ 21న, తర్వాత జిల్లాస్థాయి నవంబర్ 28న, చివరిగా రాష్ట్రస్థాయిలో డిసెంబర్



14, 15, 16 తేదీలలో ఆదిలాబాద్ జిల్లాలో నిర్వహించను న్నట్లు తెలిపారు. ఈ పరీక్ష నిర్వహణలో మండల మరియు జిల్లా విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు. పరీక్ష పత్రాల కొరకు మండల చెకిముకి కన్వీనర్ లను సంప్రదించవచ్చని తెలిపారు. ఇతర వివరాల కోసం జిల్లా చెకుముకి కన్వీనర్ ఆగుర్తి సురేష్ 9291653497 ను సంప్రదించాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా చెకుముకి కన్వీనర్ ఆగుర్తి సురేష్, జిల్లా విద్యా కన్వీనర్, రాష్ట్ర బాధ్యులు,హాబ్రహ్మం, పర్యావరణ కన్వీనర్ జంపాల యాకయ్య, సీనియర్ నాయకులు కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

# ఎన్పిఆర్డి రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



**-ఎన్పిఆర్డి వర్రె బాలకృష్ణ**

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య):-వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్పిఆర్డి తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలు అక్టోబర్ 25, 26 తేదీలలో ఎం ఉప్పలయ్య నగర్ సరిత ప్రాంగణం సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాదులో జరుగుతున్నందున జయప్రదం చేయాలని ఎన్పిఆర్డి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వర్రె బాలకృష్ణ పిలుపునిచ్చారు బుధవారం రోజున స్థానిక ఎన్పిఆర్డి కార్యాలయం పెరమండ్ల జగన్నాథ భవనం లో ఎన్పిఆర్డి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా బాలకృష్ణ హాజరై మాట్లాడుతూ వికలాంగులకు రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చెయ్యాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు వికలాంగులకు పెన్షన్ పెంచుతామని చెప్పిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ హామీని తుమ్మల తొక్కిందని తక్షణమే పించన్ పెంచాలని అదేవిధంగా వికలాంగులకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించియాలని అన్నారు, బస్సు పాసులు తక్షణమే ఇవ్వాలని రేషన్ కార్డులుహాఅత్యుత్తమ కార్డు ఉచిత గ్యాస్ కల్పించాలని చట్టసభల్లో వికలాంగుల కు రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని అనేక సమస్యలతో సతమతం అవుతున్న వికలాంగుల సమస్యలను పరిష్కరించాలని అదేవిధంగా స్థానిక సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారానికి ఈ మహా సభల్లో చర్చించి రాబోయే రోజుల్లో సంఘము ఆద్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలకు మహాసభ రూపుదిద్దుకుంటుందని అని అన్నారు. మహాసభ జయప్రదానికి మేధావులు సామాజిక కార్యకర్తలు అన్ని విధాల ప్రజానీకం జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో గౌరమ్మ, మాదాసు నరేష్, సరిత, సుధాకర్, వెంకటేష్ సారయ్య, నాగరాజు, యాకయ్య, ఎల్లయ్య, రాజు, బాలు, యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ డీఏ పై మంత్రివర్గంలో నిర్ణయం తీసుకోవాలి

**డీ ఏ ను దీపావళి కానుకగా ప్రకటించాలి**

**ప్రభుత్వం ఏర్పడి పది నెలలు దాటిన ఉపాధ్యాయుల సమస్యలపై దృష్టి సారించడం లేదు**

**రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన డిమాండ్లన్నీ తీర్చాలి**

**లేనిపక్షంలో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలకు దిగుతాం**

**టిస్టిటి ఫ్ జిల్లా అధ్యక్షులు ఎం . భద్రు నాయక్**

బయ్యారం అక్టోబర్ 23 మేజర్ (సూర్య):సుదీర్ఘకాలం పాటు పెండింగ్లో ఉన్న ఐదు కరువు భత్యాపై మంత్రివర్గం దృష్టి సారించి మంజూరు చేయాలని టిస్టిటి ఫ్ మహబూ బాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం . భద్రు నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ దేశ, రాష్ట్ర, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గత రెండున్నర సంవత్సరాల నుంచి ఉద్యోగ ఉపాధ్యాయులకి రావాల్సి ఉన్న కరువు భత్యాలను వాయిదా వేసుకుంటూ ఇబ్బందికి గురి చేస్తున్నారని వాపోయారు.ఇక నైనా ఫ్రెండ్లీ ప్రభుత్వంగా చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల మీద దృష్టి




సారించి దీపావళి కానుకగా కరువు భత్యాలను విడుదల చేయాలని వారు కోరారు. లేనిపక్షంలో ఇప్పటి నుండి ఉద్యోగ, ఉపాధ్యాయులు ఏకమై వారి వారి సమస్యల మీద పోరాటం చేసేందుకు ప్రత్యక్షంగా ఆందోళన కార్యక్రమాలు చేయడానికి సమయత్తం అవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

## స్కూల్ పిల్లలలో రక్తహీనతను గుర్తించాలి సబ్ -యూనిట్ ఆఫీసర్ వడ్డే బోయిన శ్రీనివాస్



మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 23, మేజర్ న్యూస్(సూర్య):బుధవారం కట్టెల మండే అంగన్వాడి సెంటర్ నందు నిర్వహించిన వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమమును పరిశీలించి ఈ సందర్భంగా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లలలో రక్తహీనతను గుర్తించి ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రాలను ఇవ్వాలని తెలిపినారు అలాగే గర్భిణీ స్త్రీలను పరీక్షించి ఎనిమిక్ అంటే రక్తహీనత ఉన్నవారికి ఐరన్ మాత్రలు ఇవ్వాలని తెలిపినారు అలాగే వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చేటప్పుడు ఏ ఏ జబ్బులకు ఈ టీకాలను ఇస్తున్నాము తల్లి తండ్రులకు తెలియజేయాలి. అలాగే మరల ఎప్పుడు టీకా డ్యూ ఉన్నదో తెలియపరచి ఆ తేదీని రాసి ఇవ్వాలని కోరినారు అలాగే డ్రైడేను పరిశీలించి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని అంగన్వాడీ టీచర్ను మరియు ఆయాను కోరడం జరిగింది అలాగే పిల్లలు వ్యక్తిగత శుభ్రత పాటిం చేలా చూడాలని తెలిపినారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం భవిత లలిత అంగన్వాడీ టీచర్ మాధవి మరియు ఆశలు సరిత పుష్ప అంగన్వాడి ఆయా తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణములు తనిఖీ చేసిన మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న



కేసముద్రం,అక్టోబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న పీఏసీఎస్ ధన్నసరి, కేసముద్రం పాయింట్,ఉప్పరపల్లి గోడౌన్ తో పాటు మండలంలోని వివిధ ఎరువుల దుకాణాలను బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వెంకన్న ఎరువులకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్లు, ఇన్వాయిసులు, ఈ పాస్ మిషన్ పరిశీలించారు.అనంతరం మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న మాట్లాడుతూ.. ప్రతి ఎరువుల డీలర్ విధిగా స్టాక్ రిజిస్టర్ మెయింటైన్ చేయాలని, స్టాక్ రిజిస్టర్ తో సమానంగా గోడౌన్ బ్యాలెన్స్, ఈపాస్ మిషన్ బ్యాలెన్స్ సమానంగా ఉండే విధంగా మెయింటైన్ చేయాలని తెలిపారు. రైతులకు ఆధార్ కార్డు మీద మాత్రమే ఎరువులను సరఫరా చేయాలని,రైతులు తమకు కావలసిన ఎరువుల కోసం సొసైటీ సెంటర్లకు, ఎరువుల షాపులకు,ఆగ్రో రైతు సేవా కేంద్రాలకు గాని వెళ్ళినప్పుడు తప్పనిసరిగా వారి యొక్క ఆధార్ కార్డు తీసుకువెళ్లి తమకు కావలసిన ఎరువులను తీసుకోవాలని సూచించారు. మండలంలోని ప్రతి ఎరువుల డీలర్ తమ షాపులో ఉన్నటువంటి అన్ని రకాల కంపెనీ ప్రిన్సిపల్ సర్టిఫికెట్స్, ఓ ఫామ్స్, ఎరువులు,పురుగు మందుల లైసెన్సులో పొందుపరచాలని తెలిపారు.డీలర్లు ఎవరైనా కొత్తగా గోదాములు తీసుకుంటే అట్టి గోడౌన్, ఎరువులు, పురుగుమందుల, విత్తన లైసెన్సులు నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రతి డీలరు తమ వద్ద ఉన్న ఎరువుల నిల్వలను ప్రతిరోజు మండల వ్యవసాయ అధికారికి తెలియజేయాలని, ఎవరైనా డీలరు నియమ నిబంధనలు ఉల్లంఘిస్తే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న అన్నారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సిబ్బంది ఆకుల రాంబాబు, ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ఆవరణలో లో ఓపెన్ హౌస్ కార్యక్రమం



**-పోలీస్ విధి విధానాల, పోలీస్ స్టేషన్ పనితీరు, ఆయుధాలు, బాంబు స్క్వాడ్ పరికరాల పై ఓపెన్ హౌస్.**

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య):-పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలో భాగంగా జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ ఆదేశాలతో బుధవారం మహబూబాబాద్ జిల్లా అన్ని పోలీస్ స్టేషన్లలో అమరవీరులను స్మరించుకుంటూ పోలీస్ స్టేషన్ ఆవరణలో లోఓపెన్ హౌస్ కార్యక్రమం లాంఛనంగా నిర్వహించారు. మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన ఓపెన్ హౌస్ కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రంనాథ్ కేకన్ ఐపీఎల్ హాజరయ్యారు.మహబూబాబాద్ టౌన్ పరిధిలో ఉన్న ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులుదాదాపు 300 మంది ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు,హఈ కార్యక్రమంలో అర్మడ్ ఫోర్స్ నుండి వచ్చిన అధికారులు సిబ్బందిహస్వయంగా పిల్లలకు ఆయుధాల గురించి, పోలీసు చట్టాల గురించి, సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాల గురించి, డాగ్ స్క్వాడ్, ఫింగర్ ప్రింట్ డివైస్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్,హట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి మరియు సైబర్ నేరాల గురించి వివరించారు.

పోలీసులు ఉపయోగిస్తున్న ఆయుధాల గురించి, ఏకే 47, ఎస్ఎల్ఆర్, కార్బన్, 9ఎమ్ ఎమ్ పిస్తాల్, బీడీ టీమ్, ఫింగర్ ప్రింట్, క్లూస్ టీమ్, షీటీమ్, భరోసా, కమాండ్ కంట్రోల్ రూమ్హసీసీ కెమెరాలు, రోడ్డు ప్రమాదాలు స్పీడ్ లేజర్ గన్, ట్రాఫిక్ రూల్స్, గంజాయి ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన కిట్, డాగ్ స్క్వాడ్స్, సైబర్ క్రైమ్తదితర స్టాల్స్ ఏర్పాటు చేసిహసంబంధిత అధికారులు సిబ్బంది విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల త్యాగాలహగురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు మరియు ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలనిహమరియు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి విద్యార్థినీ విద్యార్థులకు వివరించారుహవిద్యార్థినీ విద్యార్థులు స్వయంగాఆయుధాల గురించి తదితర అంశాల గురించి వాటి పేర్లు అడిగి తెలుసుకున్నారు.బాలికలు మహిళల రక్షణకు ఏర్పాటుచేసిన భరోసా కేంద్రం యొక్క సేవల గురించి అవగాహన కల్పించడం జరిగింది. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి, డయల్ 100, సైబర్ నేరం జరగగానే 1930హ టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి కూడా అవగాహన కల్పించడం జరిగింది.





# ఇందిరమ్మ కమిటీలలో అన్ని పార్టీలకు స్థానం కల్పించాలి



**-సిపిఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్**

**-సిపిఎంగ్రామకార్యదర్శిగా నలమాసఏకాంతం ఎన్నిక**

నెల్లికుదురు అక్టోబర్ 23 మేజర్ న్యూస్(సూర్య) గ్రామాలలో అభివృద్ధి కోసం వేసినటువంటి ఇందిరమ్మ కమిటీలలోఅన్ని పార్టీలకు స్థానం కల్పించాలనిసిపిఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ బాబు అన్నారు.బుధవారం మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామశాఖ ఆధ్వర్యంలో మహాసభను నిర్వహించి,గ్రామ కార్యదర్శిగా నలమాస ఏకాంతంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా పెరుమాండ్ల తిలక్ హాజరై మాట్లాడుతూకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నరాజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయడంతో ప్రజల సమస్యలు పరిష్కారం అవుతున్నాయని అన్నారు.



ఎన్నికల ముందు ఇచ్చినహామీలలో ఇందిరమ్మ ఇల్లు,రైతు భరోసా, రుణమాఫీ గ్రామాలలో అబి ,వృద్ధి కోసం వేసినటువంటి ఇందిరమ్మ కమిటీలలోఅన్ని పార్టీలకు అవకాశం కల్పించినట్లయితే ప్రజలను సమీకరించి ఆందోళన పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఇసంపల్లి సైదులు, శాఖసభ్యులు జానీ,ఐలయ్య,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో స్కౌటింగ్ కు సహకరించండి

-జిల్లా కార్యదర్శి సత్యనారాయణ వట్నాల



కేసముద్రం,అక్టోబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య):రాష్ట్ర స్థాయి స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శుల సమావేశంలో మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ వట్నాల మాట్లాడుతూ జిల్లాలో స్కౌటింగ్ ప్రాథమిక దశలో ఉన్నదని, మహబూబాబాద్ జిల్లాకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. బిగినర్స్ కోర్స్ , బేసిక్ కోర్స్ , అడ్వాన్స్ కోర్స్ లలో తమకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.తృతీయ సోపాన్ టెస్టింగ్ క్యాంప్ మహబూబాబాద్ జిల్లాలో నిర్వహించుకునే అవకాశం ఇవ్వాలని, విద్యార్థులకు స్కౌట్ యూనిఫామ్స్ ఉచితంగా సరఫరా చేయాలని,విద్యార్థులకు ఉన్నత విద్య, ఉద్యోగాలలో అవకాశాలు రాష్ట్రంలో కల్పించాలని రాష్ట్ర కార్యదర్శిని సత్యనారాయణ కోరారు.

## పింగళి శ్రీపాల్ రెడ్డి ని బారీ మెజారిటీతో గెలిపించాలి

- పిఆర్టీయూ మండల శాఖ అధ్యక్షులు కీసర రమేష్ రెడ్డి






మరిపెడ, అక్టోబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్-నల్గొండ-ఖమ్మం ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికలలో పిఆర్టీయూ సంఘ అభ్యర్థి,రాష్ట్ర సంఘ అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి బారీ మెజారిటీతో గెలిపించాలని పిఆర్టీయూ మరిపెడ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కీసర రమేష్ రెడ్డి,లింగాల మహేష్ గౌడ్ ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఎన్నో ప్రభుత్వ ఉత్తర్వులు తీసుకొచ్చిన సంఘం పిఆర్టీయూ అని అన్నారు.మరిపెడ మండలంలోని అన్ని సీతారాంపురం,మరిపెడ,గుండెపుడి, తానంచర్ల, వీరారం, ఎల్లంపేట,చిల్లంచర్ల,రామాపురం ఉన్నత పాఠశాలల్లో పిఆర్టీయూ సంఘం ఆధ్వర్యంలో యం.యల్.సి ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు గుగులోత్ అర్జున్ నాయక్,రాంమోహన్, లింగయ్య,సునీల్, యాకయ్య, సరోజ,గుర్రం. వెంకన్న,ప్రసాద్,గుగులోత్ వెంకన్న, వెంకటయ్య పాల్గొన్నారు.

# ఎంసీపీఐ పార్టీ పేరు చెప్పి వసూళ్ళకు పాల్పడుతున్న వ్యక్తులతో మా పార్టీకి సంబంధం లేదు

**కేసముద్రం అక్టోబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య):**మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో బుధవారం ఎం సీపీఐయు పార్టీ మండల కమిటీ సమావేశం కామ్రేడ్ వేల్పుల వెంకన్న అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో పార్టీ మహబూబాద్ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నూకల ఉపేందర్ మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో కేసముద్రం మండలంలో ఎంసీపీఐ పేరుతో కొంతమంది వ్యక్తులు పత్రికా ముఖంగా ప్రకటనలు చేస్తూ,పార్టీ పేరు చెప్పి అక్రమవసూళ్లకు పాల్పడుతున్న వ్యక్తులతో మా పార్టీకి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. కొంతమంది వ్యక్తులు ఎంసీపీఐ పార్టీ పేరు చెప్పుకొని వాడుకునే విధానాన్ని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, వాణిజ్య,వ్యాపార, రాజకీయ,ప్రజాప్రతినిధులు గ్రహించాలని, అట్టి వ్యక్తులను గతంలో పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగిందని,ఇది గమనించాలని వారు కోరారు.ఎంతో మంది ప్రాణ త్యాగాలతో కూడిన అమరవీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడ్డ పార్టీ ఎంసీపీఐ పార్టీ పేరు చెప్పుకొని పార్టీని అప్రతిష్ట పాలు చేయడం సరైంది కాదని,ఎన్నికల కమిషన్ దగ్గర ఎంసీపీఐయు కామ్రేడ్ మద్ది కాయల అశోక్ నాయకత్వంలో రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని అలాంటి పార్టీని ఇతరులు వాడుకొని



అక్రమవసూళ్ళకు, ఎలాంటి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరంగా కేసులు పెట్టడం జరుగుతుందని,ఇదే సందర్భంలో ఆగస్టు నెలలో కొంతమంది వ్యక్తులపై కేసముద్రం పోలీస్ స్టేషన్ లో సైతం కేసు పెట్టడం జరిగిందని గుర్తు చేశారు. ఎంసీపీఐ పేరుతోటి గ్రామాలలో వ్యాపార వర్గా లు రాజకీయ ప్రతినిధుల దగ్గరికి వెళ్లి పబ్బం గడుపుకునే నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కటకం బుచ్చిరామయ్య,మండల నాయకులు గంధ్రకోట యాకయ్య, ధరావత్ రమేష్, వేల్పుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల సేవలు మరియు త్యాగాలు మరువలేనివి




**- విద్యార్థులకు ఆయుధాల వినియోగంపై అవగాహన**

**-అత్యవసర సమయంలో 100 కు డయల్ చేయండి**

**-ఓపెన్ హౌస్ కార్యక్రమాలతో యువతలో దేశభక్తి పెరుగుతుంది**

**-విద్యార్థుల ప్రవర్తన విద్యార్థి దశ నుండే మెరుగు పడుతుంది**

**-బయ్యారం, గార్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి కుమార్**

బయ్యారం అక్టోబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా,ఎస్పీ రామ్నాథ్ కేకన్ ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా బయ్యారం పోలీస్ స్టేషన్ లో ఎస్సైలు కోగిల తిరుపతి, జినత్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బయ్యారం గార్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ హాజరై స్థానిక జూనియర్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులకు పోలీసులు వినియోగించే ఆయుధాలు, సాంకేతిక వినియోగం, షి టీం, భరోసా, విభాగాల విధులు, ప్రజల రక్షణలో పోలీసుల సేవలు మరియు వారి త్యాగాల గురించి క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. అనంతరం వారు విద్యార్థులతో మాట్లాడుతూ అత్యవసర సమయంలో 100 కు డయల్ చేయాలని, ఇలాంటి ఓపెన్ హౌస్ కార్యక్రమాల ద్వారా ప్రజలలో, యువతలో దేశభక్తి భావాన్ని పెంపొందించేందుకు, పోలీసు శాఖపై అవగాహన పెంచేందుకు దోహదపడతాయని, అదేవిధంగా విద్యార్థుల ప్రవర్తన విద్యార్థి దశ నుండే మెరుగు పడుతుందని,మత్తు పానీయాలకు అలవాటు పడకుండా మరియు చెడు మార్గం వైపు వెళ్లకుండా మంచిగా చదువుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, పోలీస్ సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# మార్కెట్ కమిటీ చైర్మన్ గా తిరుపతిరెడ్డి

తొర్రూర్ అక్టోబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య ) తొర్రూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా తొర్రూర్ మండలం చర్లపాలెం గ్రామా ని చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విద్యావేత్త యువ నాయకులు హనుమండ్ల తిరుపతి రెడ్డి నియమితు లయ్యారు. తన ను చైర్మన్ గా నియమించి నందుకు పాల కుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి కి మామిడాల యశస్విని రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపినారు.

# కస్తూర్బా పాఠశాలను సందర్శించిన జడ్పీ సీఈఓ







ధర్మసాగర్ అక్టోబర్, 23 (మేజర్ న్యూస్) ధర్మసాగర్ మండలంలోని ముప్పారం గ్రామ శివారులో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా పరిషత్ సీఈవో విద్యాలత బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల సౌకర్యాలను ఆమె విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వంటగది భోజనశాలను పరిశీలించిన అనంతరం ఆమె విద్యార్థులు మాట్లాడుతూ హెల్త్ కార్డులు పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల యొక్క పనులు భాగంగానే మంత్రి సదుపాయం త్రాగునీటి ప్లాంటు పనులను పరిశీలించారు. పాఠశాల ఆవరణను పరిశీలించి నన్ను సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ స్పెషల్ ఆఫీసర్ ఈ సువర్ణ, ఎంపీడీవో అనిల్ కుమార్, పంచాయతీ సెక్రటరీ సురేష్, పాఠశాల సిబ్బంది ఈ కార్యక్రమంలో సిఈఓ వెంట ఉన్నారు.

# రంగాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరామర్శ



మొగుళ్ల పల్లి అక్టోబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య ) మొగుళ్ళపల్లి మండలంలోని రంగాపురంగ్రామంలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబాలను బుధవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరామర్శించి ఆ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియచేశారు . రంగాపురం గ్రామంలో కొద్దిరోజుల క్రితం చనిపోయిన లోకులబోయిన మహేందర్, బాల్త చేరాలు, కీర్తి రాజయ్య, చిత్రపటాల వద్ద పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు . అయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకు తోట కుమార్ స్వామి,పొల్నేని లింగ రావు,ఆకుతోట సందీప్ ,బాల్తా రమేష్, వెల్దండి చంద్ర మౌళి, మండల నాయకులు, గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చట్టసభల్లో ఉపాధ్యాయులకు ప్రతినిధిగా ఉన్న గొప్ప వ్యక్తి నర్సిరెడ్డి

### -టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ

### -ఎమ్మెల్సీగా నర్సిరెడ్డిని గెలిపించుకుందాం



నెల్లికుదురు అక్టోబర్ 23 మేజర్ న్యూస్(సూర్య) ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడంలో,విద్యా రంగ అభివృద్ధిలో ఉపాధ్యాయులకు ప్రతినిధిగా ఉన్న గొప్ప వ్యక్తిఅలుగుబెల్లి నర్సిరెడ్డి అని జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ అన్నారు.బుధవారం మండలంలోనిమునిగలవేడు ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ ఓటు నమోదు,ప్రచార కార్యక్రమాలలో భాగంగా కరపత్రం,డోర్ స్టిక్కర్లను మురళీకృష్ణ ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ప్రతినిధిగా ఉంటూబదిలీలు, పదోన్నతులుకావడంలో ముఖ్యపాత్ర పోషించారని,ప్రభుత్వాలు ఏవైనా ఉపాధ్యాయులకు అండగా నిలిచిందినర్సిరెడ్డి అని అన్నారు.ప్రభుత్వం ఇస్తున్న వేతనాన్ని కూడా సంఘానికి కేటాయించితను ఉపాధ్యాయ పెన్షన్ తో మాత్రమేనేటి సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.రానున్న ఎన్నికలలోతిరిగి ఎమ్మెల్సీగాఅలుగుబెల్లి నర్సిరెడ్డికి మొదటిప్రాధాన్యత ఓటువేసిఅత్యధిక మెజారిటీతో గెలిపించుకుందమని అన్నారు.నల్గొండ, ఖమ్మం,వరంగల్ ఎమ్మెల్సీ స్థానానికిఎమ్మెల్సీ ఓటర్ నమోదుకుషెడ్యూల్ రిలీజ్ చేయడం జరిగిందని,నవంబర్ 6 వరకు ఓటర్ నమోదు ప్రక్రియ ఉంటుందనిఅదేనెల 23తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని అన్నారు.ఫోటోలు నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగాతీసుకొని ఇప్పుడునమోదుచేయించు కోవాలనిపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు స్వప్న,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అనాధలు-దివ్యాంగులకు అండగా బాలవికాస సేవలు




### -నిత్యావసర సరుకులు-వస్తువులు పంపిణీ

### -ప్రాజెక్టు కోఆర్డినెటర్ తుమ్మ జ్యోతి కిరణ్

దంతాలపల్లి అక్టోబర్23 (మేజర్ న్యూస్ సూర్య):మండల కేంద్రం లోని జనవికాస ఆధ్వర్యంలో అనాధ వృద్ధులకు దివ్యాంగులకు బట్టలు నిత్యావసర వస్తువులు,బ్యాగ్స్, షెటర్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి బాలవికాస ప్రాజెక్టు కోఆర్డినేటర్ తుమ్మ జ్యోతి కిరణ్ మాట్లాడుతూ.. బాలవికాస అను నిత్యం అనాధాలను ధవ్యాఅంగులను అక్కున చేర్చుకొని వారికి అండగా ఉంటుందని అన్నారు బాలవికాస, మహిళా ప్రోగ్రాం రైతులు వ్యవసాయం ట్యాంకులు బోర్ వెల్స్,వాటర్ ప్లాంట్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ ఈరోజు సెంటర్లలో మొత్తం 1500 మంది వృద్ధులకు 150 దివ్యాంగులకు సహాయం చేయడం జరిగిందని అన్నారు,పిల్లలు ఉన్న వాళ్ళ ఎంతోమంది అనాధలుగా అనాధ వృద్ధులుగా బ్రతుకుతున్నారని,కన్న పిల్లలు లేని వారు పరిస్థితి ఎలా ఉంటుందో మనం అర్థం చేసుకోగలం అన్నా రూ,తహసీల్దార్ చర్జా రాజేశ్వరరావు జన వికాస చేసే కార్యక్రమాలు చాలా బాగున్నాయి అనాధ వృద్ధులను ఆదుకోవడం చాలా గొప్ప విషయం అన్నారు బాలక్క కు కృతజ్ఞతాభివందనాలు అన్నారు, చిల్లంచర్ల మాజీ ఎంపీపీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ సేవ చేయడం అనేది గొప్ప విశేషం అన్నారు డబ్బులు ఇవ్వగలరు కానీ ఇలాంటి సేవ చేయడం అనేది చాలా అరుదన్నారు జన వికాస చేసే కార్యక్రమాలు చాలా బాగుంటాయని అనాధ వృద్ధులు అనాధ పిల్లలు వికలాంగులు జలధానాలు చాలా బాగుంటాయని అన్నారు జనవికాస బృందంను అభినందించారు.ఈ కార్యక్రమంలో మెడికేర్ హాస్పిటల్ ఈరోజు వృద్ధులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించే ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది ని అన్నారు, వీరబోయినసంధ్యారాణి సుధాకర్ వెంకటరత్నం చాందివి, ఎల్లమ్మ ,నాగలక్ష్మి నిర్మల, సెంటర్ మేనేజర్ కందునూరి సుకన్య మార్గం శోభారాణి గుగ్గిళ్ళ స్వర్ణలత, గుగ్గిల స్వరూప రాణి,చిలుక మారి యాక లక్ష్మి, ఇమ్మడినాగేష్ రాహుల్ 50 మంది వృద్ధులకు బట్టలు బియ్యము నిత్యవసర వస్తువులు లంచ్ బాక్స్ స్వెటర్లు పంపిణీ చేయడం జరిగింది.



# పోలీసుల ప్రాముఖ్యతను వివరించిన ఎస్సైరమేష్ బాబు



### విధులు, అధికారాలు, ఆయుధాలపై,విద్యార్థులకు అవగాహన

నెల్లికుదురు అక్టోబర్ 23 మేజర్ న్యూస్(సూర్య) మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలఎన్ఎస్ఎస్ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలోపోలీస్ స్టేషన్లో బుధవారంఎస్సై రమేష్ బాబు విద్యార్థులకు పోలీసు శాఖప్రాముఖ్యతనువివరిస్తూపోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఎలా చేయాలి,ఆయుధాలను ఎలా ఉపయోగించాలి ఎప్పుడు ఉపయోగించాలి అనే విషయాలనుక్లుప్తంగా వివరించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూవిధి నిర్వహణలో ప్రాణాలు త్యాగం చేసినపోలీసులనుగౌరవంగా స్మరించుకోవాలని,వారిని ఆదర్శంగా తీసుకొని నిజాయితీగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలోఅధ్యాపక బృందంప్రకాష్ బాబు,కవిరాజ్, రఘురాం,నాగేశ్వరరావు,వెంకటేశ్వర్లు,సుధాకర్,బాబు,మహేం దర్,శ్రీనివాస్,సతీష్,సుభాష్,అధ్యాపకేతర బృందం,పోలీసు సిబ్బంది,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ పటాకుల విక్రయాలు

**దీపావళి పండుగల వేళ జీరో పటాకుల దందా**

**కోట్ల రూపాయల విలువగల బాణాసంచా నిలువలు**

**నగర శివార్లలో డంప్ గోడౌన్లు ఉన్నట్టు సమాచారం**

**టాస్క్ ఫోర్స్ దాడుల్లో పటాకుల అక్రమ డంపులు**

వరంగల్ క్రైమ్, అక్టోబర్ 23, సూర్య న్యూస్,దీపావళి పండుగ వేళ గ్రేటర్ వరంగల్ మహా నగరంలో పటాకుల అక్రమ దందా జోరుగా నడుస్తోంది. పండగ సీజన్ ను దృష్టిలో పెట్టుకుని వ్యారస్థులు ముందస్తు భారీగా సరుకు తెచ్చి గోదాముల్లో నింపేస్తున్నారు. అనుమతులతో పాటు కనీస భద్రతా చర్యలు కూడా తీసుకోకుం డానే నిల్వ చేస్తున్నారు. నగర శివార్లలో కోట్ల రూపాయల విలువగల బాణాసంచా నిలువలుడంప్ గోడౌన్లు ఉన్నట్టు సమాచారం. అధికారుల దృష్టి లోపంతో కోట్ల రూపాయల విలువ చేసే అక్రమ దీపావళి పటాకులు నగరంలోకి వచ్చినట్లు నగర వాసులు ఆరోపిస్తున్నారు.అక్రమ నిల్వలపై దాడులుదీపావళి సందర్భంగా విక్రయించడానికి అక్రమంగా నిల్వ ఉంచిన బాణాసంచా, పటాకులు టాస్క్ ఫోర్స్ అధికారుల దాడుల్లో బయట పడ్డాయి. నగర శివార్లలో పక్క





సమాచారంతో వరంగల్ టాస్క్ ఫోర్స్ తనిఖీల్లో సుమారు రెండు కోట్ల సరుకు పట్టుకోవడం నగరంలో సంచలనం సృష్టించింది. మట్టెవాడ, ఇంతేజారగంజ్, మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ దీపావళి పటాకులు నిల్వ ఉంచిన వ్యాపారస్థులను అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేశారు. ఇంకనూ కోట్ల రూపాయలు విలువ చేసే బయట పడని బాణాసంచా గోడౌన్లు ఉన్నట్టు సమాచారం.

**హెచ్చరికలు భేఖాతర్**

శాశ్వత, తాత్కాలిక బాణాసంచా విక్రయ కేంద్రాల అనుమతికై దరఖాస్తు చేసుకోవాలని పోలీస్ ఉన్నత అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇటీవల పోలీసుల దాడుల్లో కోట్ల రూపాయల పటాకులు అక్రమ నిల్వలు బయట పడడంతో వ్యాపారస్థులు పోలీస్ చేసిన హెచ్చరికలు భేఖాతర్ చేస్తున్నట్లు అర్థం అవుతుంది. సంబంధిత అధికారుల లోపంవలన ప్రతీ సంవత్సరం ఇలాగే అక్రమ నిల్వల వ్యాపారం జరుగుతుందని నగర వాసులు చర్చించు కుంటున్నారు. అక్రమ వ్యాపారులపై కఠిన చర్యలు తీడుకోక పోతే ప్రభుత్వం ఆధాయానికి గండి పడుతుందని ప్రజా సంఘాలు సామాజిక వేత్తలు హెచ్చరిస్తున్నారు.

# సిపిఎం కు పూర్వ వైభవాన్ని తీసుకురావాలి



గార్ల అక్టోబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య)ప్రస్తుతం ఉన్న స్వార్ధ పూరిత మైన రాజకీయాలలో దేశ ప్రజలకు కమ్యూనిజమే ప్రత్యామ్నాయం అని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ జిల్లా నాయకులు బి.హరి సినియర్ నాయకులు కె.ఈశ్వర్ లింగం లు అన్నారు. స్దానిక మంగపతిరావు భవనంలో బుధవారం గడ్డం అశోక్ అధ్యక్షతన జరిగిన సిపిఎం గోపాలపురం శాఖ మహసభ లో వారు మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలోకి వస్తూ ప్రభుత్వాలు మారుతున్న నేపథ్యం లో నమ్ముకున్న సిద్దాంతాన్ని భావితరాలకు అందించడానికి నాయకులు కార్యకర్తలు చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. గతంలో జరిగిన స్దానిక సంస్థల ఎన్నికలలో గోపాలపురం గ్రామ పంచాయతీలలో సిపిఎం పార్టీ సర్పంచ్ ఎంపిటీసి లను గెలుచుకుందని తెలిపారు.త్వరలో జరగనున్న స్దానిక సంస్థల ఎన్నికలలో సిపిఎం పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుక వచ్చే విధంగా పార్టీ శాఖ అహర్నిశలు శ్రమించాలని అన్నారు. ముందుగా పార్టీ జెండాను సినియర్ నాయకులు ఇమ్మడి లక్ష్మయ్య ఎగురవేయగా ఇటివల మరణించిన జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ మహసభ లో మండల నాయకులు వెంకటేశ్వర్లు ఇమ్మడి గోవింద్ శాఖ కార్యదర్శి బొబ్బా ఉపేందర్ రెడ్డి మండల శాఖ కమిటీ సభ్యులు ఎల్లయ్య రామారావు శ్రీను వీరభద్రం నవీన్ రవి కొండల్ రావు వీరభద్రం ఉపేందర్ శ్రీను రామకృష్ణ నాగరాజు తదితరులు ఉన్నారు.

# మన ఊరు- మనబడి పనులను పూర్తి చేయాలి

**-ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్**

**జిల్లా కో-కన్వీనర్ గంధసిరి జ్యోతిబసు.**

కురవి అక్టోబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య): మన ఊరు -మన బడి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎస్ ఎఫ్ ఐ మహబూబాబాద్ జిల్లా కో కన్వీనర్ గంధసిరి జ్యోతి బసు అన్నారు.బుధవారం ఎస్ఎఫ్ఐ కురవి మండల కమిటీ ఆధ్వర్యంలో కురవి మండలం మొద్దులగుడం గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పెండింగ్లో ఉన్న మన ఊరు మనబడి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు మనబడి పనులు పెండింగ్లో ఉండడం వల్ల విద్యార్థినిలకు డైనింగ్ హాల్, వంటగది లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా మన ఊరు మనబడి పనులు కొనసాగడం లేదని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ పలుమార్లు సమీక్షలు నిర్వహించినా ఫలితం లేకుండా పోయిందని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి పెండింగ్లో ఉన్న మన ఊరు మన




బడి పనులు పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు కొలిపాక వీరేందర్, నాయకులు ప్రవీణ్,నరేందర్, మన్విత,నికిత, సౌమ్య, పూజ,వరుణ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ఎసిపి ని కలిసిన బిఎన్అర్ కెఎస్ నాయకులు




**వరంగల్ ప్రతినిధి అక్టోబర్23 మేజర్ న్యూస్(సూర్య)**భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం ఆధ్వర్యంలో వరంగల్ లో జరిగే కార్మిక మహాసభకు అనుమతిని కోరుతూ వరంగల్ ఎసిపి నందిరామ్ నాయక్ ను కలిసి వినతి పత్రం అందించ్చారు. బిఎన్అర్ కెఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కామల్ల ఐలన్న ఆదేశాల మేరకు వరంగల్ లో ఈనెల 28తారీకున అబ్బునీ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్న బిఎన్అర్ కెఎస్ ఎనిమిదోవ మహసభ ను ఉద్దేశించి కార్మికుల తో పెద్ద ఎత్తున వరంగల్ చౌరస్తా నుండి పోచమ్మ మైదాన్ అబ్బునీ ఫంక్షన్ హాల్ వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నందున ఈ విషయమై పాదయాత్ర అనుమతి కొరకు వరంగల్ ఎసిపి తో సహా సంబంధిత పోలీస్ స్టేషన్ ల పర్మిషన్ కోరుతూ పోలీస్ అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిందని రాష్ట్ర ప్రచార కార్యదర్శి,వరంగల్ జిల్లా ఇంచార్జి వేములకొండ సంపత్,వరంగల్ జిల్లా అధ్యక్షులు చిలువేరు రాజేందర్,జిల్లా పెయింటింగ్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ సుల్తాన్ సాదిక్,హన్మకొండ అధ్యక్షుడు మహ్మద్ గౌస్,గద్దల యాదగిరి,గీసుకొండ మండల అధ్యక్షుడు శివకుమార్ తో సహా తదితరులము కలిసి సమర్పించామని తెలిపారు.ద

## నేడే దంతాలపల్లిలో కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

**- పాల్గొనున్న డోర్నకల్**

**శాసన సభ్యులు రామచంద్రు నాయక్**

దంతాలపల్లి అక్టోబర్23 (సూర్య మేజర్ న్యూస్):మండలంలో బుధవారం ఉదయం10 గంటలకు జరుగాబోయే కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి డోర్నకల్ శాసన సభ్యులు రామచంద్రు నాయక్ పాల్గొని చెక్కులు పంపిణీ చేయనున్నట్లు దంతాలపల్లి రెవెన్యూ ఇన్స్పెక్టర్ నజీముద్దీన్ తెలియజేసారు ఈ సందర్భంగా ఆయాన మాట్లాడుతూ దంతాలపల్లి రైతు వేదికలోకల్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు లబ్దిదారులు సకాలంలో వచ్చి తీసుకోగలరని కోరారు.

## పురుగుల మందు తాగి ఒక మహిళ మృతి

## అనారోగ్య కారణాలతో ఆత్మహత్య



పరకాల రూరల్ అక్టోబర్ 23 మేజర్ న్యూస్: నడి కూడ మండలం వరి కోల్ గ్రామానికి చెందిన ఏసి రెడ్డి సమ్మక్క వయస్సు 55 గత కొన్నేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతూ 22వ తేదీ సోమవారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. పరకాల పోలీసుల కథనం ప్రకారం భర్త వివరాల ప్రకారం వరి కోల్ గ్రామానికి చెందిన ఏసి రెడ్డి సమ్మక్క భర్త మొగిలి కి ముగ్గురు సంతానం ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు కలరు. గత కొద్ది రోజులుగా మోకాళ్ల నొప్పులతో అనారోగ్య కారణాలతో సమ్మక్క తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ 22వ తేదీ సోమవారం పడుకోగా 23వ తేదీ తెల్లవారుజామున 4:30 నిమిషాలకు చూసేసరికి నా భార్య లేకపోయేసరికి చుట్టూ పరిషత్ ప్రాంతాలను పరిశీలించగా నోటి నుండి పురుగుమందు వాసన వస్తు నురుగు రావడంతో పరకాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందడం జరిగిందని తెలియజేశారు. నా భార్య సమ్మక్క మోకాళ్ల నొప్పులతో అస్తమతో గత మూడు సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటూ ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని తమ ఆత్మహత్య వెనుక ఎలాంటి కారణాలు లేవు అని భర్త మొగిలి ఫిర్యాదు మేరకు పరకాల సిఐ క్రాంతి కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు.

## ప్రతి విద్యార్థి నిర్ధిష్ట లక్ష్యాన్ని ఎంచుకోవాలి

### విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### ఓపెన్ హౌస్ కార్యక్రమంలో

### మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య



కురవి అక్టోబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య):ప్రతి విద్యార్థి నిర్ధిష్ట లక్ష్యాన్ని ఎంచుకోవాలని , ఆదిశగా శక్తివంచన లేకుండా ప్రయత్నం చేయాలని మహబూబాబాద్ రూరల్ సి ఐ పి.సర్వయ్య అన్నారు. జిల్లా ఎస్పీసుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా బుధవారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని మహబూబాబాద్ రూరల్ సిఐ పి .సర్వయ్య ఆధ్వర్యంలో కురవి పోలీస్ స్టేషన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ సి ఐ సర్వయ్య మండల కేంద్రము లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమంద్వారా చట్టాలపై అవగాహన కల్పించారు.పోలీస్విధి .నిర్వహణలోఅమరులైన పోలీసుల యొక్క త్యాగాల గురించి తెలియజేశారు.విద్యార్థులకు పోలీస్ స్టేషన్ లో ఆయుధాల వినియోగం పై అవగాహనకల్పించారు.రిసెప్షన్, డయల్ 100, వి హెచ్ పి సెట్,లాకప్ ,పోలీస్ స్టేషన్ విధులను తెలియజేశారు.విద్యార్థుల నడవడిక విద్యార్థిదశలో విద్యార్థులు ఏ విధంగా ఉండాలి, చెడు వైపువెళ్లకుండా బాగా చదువుకొని మంచి మార్గంలో వెళ్లడం వల్లఎటువంటి దుష్ఫలితాలుహొఉంటాయో విద్యార్థులకుతెలియజేశారు.కార్యక్రమంలో కురవిఏఎస్ ఐ సదయ్య, ఏఎస్ ఐ వెంకన్న, హెచ్ .సి శ్రీనివాస్, వెంకటయ్య, ఉమెన్ పి.సి.అనిత, మాధవి తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగావైద్య శిబిరం


కురవి అక్టోబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య):కురవి మండలకేంద్రంలో గురువారం రోజున ఉదయం 8గంటలకు కురవి గ్రామ పంచాయతీ – బొడ్రాయి దగ్గర ధరణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మహబూబాబాద్, లయన్స్ క్లబ్ ఆఫ్ మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించనున్నారని మహబూబాబాద్ జిల్లా లయన్స్ క్లబ్ అధ్యక్షులు యాళ్ళ మురళీధర్ రెడ్డి తెలిపారు. వైద్యశిబిరంలో ప్రముఖ గుండెవైద్యనిపుణులు డాక్టర్ బి అశోక్ కుమార్,హొజనరల్ ఫిజీషియన్ డాక్టర్ జి దీప్తి వైద్యులు, వైద్యసిబ్బంది పాల్గొంటారని ఆయన అన్నారు. శిబిరం లో ఉచితంగా బీపి,షుగర్,ఈసీజీ పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వబడుతాయనిహొహొఆయన అన్నారు కురవి గ్రామ, పరిసర గ్రామాల ప్రజలంతా ఈ అవకాశాన్నిసద్వినియోగించుకోవాలనని యాళ్ళ మురళీధర్ రెడ్డి కోరారు.

# మిల్లెట్స్ ను తీసుకుందాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం





-మిల్లెట్స్ ను తీసుకుందాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం




మహబూబాబాద్ రూరల్, అక్టోబర్ 23, మేజర్ న్యూస్(సూర్య): మానుకోట జిల్లా కేంద్రంలోని స్థానిక మార్వాడి బజార్లో తేజ సాయి మిల్లెట్స్ తో తయారైన పోషక విలువలతో కూడుకున్న ఆహార పదార్థాలు అందరికీ అందుబాటులో ప్రోపరేటర్ నాగమణి నరేష్ అందిస్తున్నారు ఈ రోజుల్లో పండించే పంటలన్నీ మందులు వేసిన పంటలు కావడంతో మనుషులు ఈ పదార్థాలు భుజించడం ద్వారా పోషక విలువలు లేకపోవడంతో అనేక రకాల ఆరోగ్య సంబంధిత వ్యాధులకు గురవుతున్నారని తెలుస్తుంది కావున ఈ విషపూరితమైన ఆహారాలు ఇంట బయట ఫాస్ట్ ఫుడ్ లో రెస్టారెంట్లు భోజనశాలల్లో భుజించడం జీర్ణకోశ సంబంధిత వ్యాధులకు గురవుతున్నారని డాక్టర్లు చెప్పడం ద్వారా ప్రస్తుత కాలంలో డయాబెటిస్ బిపి కిడ్నీ సంబంధిత వ్యాధులకు ప్రజలు గురవుతున్నారు వీటి అన్నిటికీ పరిష్కార మార్గం మనం తీసుకునే ఆహారంలోని పోషక విలువలు లేవకపోవడమే అందువలన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే మిల్లెట్స్ సంబంధించిన ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలియజేస్తున్నారు మొదలగు ఆహార ధాన్యాలతో రాగులు సజ్జలు అరిసలు కొర్రలు మిరియాలు నువ్వులు తాటి బెల్లం వీటితో ఉదయాన్నే అల్పాహారం స్వీకరించినట్లయితే ఆరోగ్యం ఉంటుందని నిపుణుల సలహా మేరకు ఈ మిల్లెట్స్ ను ఆచరించాలని సాయి తేజ యాజమాన్యం వారు అందరికీ అందుబాటులో ఈ మిల్లెట్స్ కు సంబంధించిన ఆహార పదార్థాలన్నీ అందుబాటులోకి తీసుకొచ్చారు

# భువన్ ఆప్ ద్వారా అసెస్మెంట్ ల నమోదులో వేగం పెంచండి

### - బల్దియా కమిషనర్

### - డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

### భువన్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల

### నమోదు పరిశీలనపై సమీక్ష



వరంగల్ ప్రతినిధి అక్టోబర్23 మేజర్ న్యూస్(సూర్య) భువన్ ఆప్ ద్వారా అసెస్మెంట్ ల నమోదులో వేగం పెంచాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు.బల్దియా ప్రధాన కార్యాలయంలో కమిషనర్ బుధవారం డిప్యూటీ కమిషనర్ లతో భువన్, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల నమోదు పరిశీలనపై సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా భువన్ ఆప్ ద్వార అసెస్మెంట్ ల నమోదు తీరు ను ఆన్లైన్ ద్వార పరిశీలించిన కమిషనర్. అనంతరం మాట్లాడుతూ ప్రతి రెవెన్యూ ఇన్ స్పెక్టర్ (ఆర్ ఐ)ప్రతిరోజు 150 దరఖాస్తులు భువన్ ఆప్ ద్వారా నమోదు చేసేలా చూడాలని,ప్రస్తుతం సుమారు 40 వేల దరఖాస్తులు నమోదు లక్ష్యం గా ఉన్నాయని నిర్దేశిత గడువులో పూర్తి చేసేలా డిప్యూటీ కమిషనర్లు నిత్యం పర్యవేక్షించి వేగం గా చర్యలు చేపట్టాలని కమిషనర్ అన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచాలని, టిపిఎస్ లు,వార్డు ఆఫీసర్లు సమన్వయంతో పనిచేసి త్వరితగతిన పరిశీలన పూర్తి చేయాలని కమిషనర్ అన్నారు. ఇట్టి కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి,రవీందర్, ఐటీ మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంరక్షణ కోసం అహర్నిశలు పాటుపడుతున్నాం

**- పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివి**

**- విధి నిర్వహణలో అంకితభావంతో పోలీస్ డ్యూటీ**

**- మరిపెడ సీఐ రాజకుమార్**

**- పోలీసు అమరుల వారోత్సవాల సందర్భంగా కొవ్వొత్తుల ర్యాలీ**




మరిపెడ,అక్టోబర్ 23,మేజర్ న్యూస్(సూర్య):విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ప్రజల సంరక్షణ కోసం అహర్నిశలు పాటుపడుతున్న పోలీసుల త్యాగాలు వెలకట్టలేని అని మరిపెడ సీఐ రాజకుమార్ అన్నారు.పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా బుధవారం సాయంత్రం మరిపెడ ఎస్హెచ్ఓ బోలగాని సతీష్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ నుంచి కార్గిల్ సెంటర్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిఐ రాజ్ కుమార్ పాల్గొని మాట్లాడారు.దేశ రక్షణలో, దేశ అంతర్గత భద్రత విషయంలో పోలీసుల పాత్ర కీలకమైందని అన్నారు.

ప్రజలను సమాజాన్ని సుమార్గంలో నడిపించేందుకు రాజ్యాంగం పోలీసులకు తండ్రి పాత్ర ఇచ్చిందని, లా అండ్ ఆర్డర్ పరిరక్షణకు పోలీసులు నిరంతరం కృషి చేస్తారన్నారు.ప్రజలను దుష్ట వ్యక్తుల నుంచి కాపాడేందుకు పోలీసులు తమ ప్రాణాలను సైతం త్యాగం చేస్తారని, శాంతిభద్రల పరిరక్షణ కోసం పోలీసు చివరి క్షణం వరకు డ్యూటీ నిర్వహిస్తారన్నారు. గతంలో ఎందరో పోలీస్ అమరులు ప్రజల సంరక్షణ కోసం,అసాంఘిక శక్తులతో పోరాటం చేశారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమానికి మరిపెడ పట్టణ వాసులు, పలు శాఖల ప్రభుత్వ ఉద్యోగులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ కళాశాలల విద్యార్థులు సంఘీభావం తెలుపుతూ ర్యాలీలో కొవ్వొత్తుల నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో మరిపెడ అదనపు ఎస్ఐ గంద్ర సంతోష్,సీరోల్ ఎస్ఐ నగేష్, చిన్నగూడూర్ ఎస్ఐ ఝాన్సి, పీఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు షేక్ తాజొద్దీన్, కాంగ్రెస్ మండల నాయకులు షేక్ అఫ్జల్,బొడ్డు వెంకన్న, మాలోతు బీకు,ప్రమోద్, బయ్య లింగయ్య,షేక్ పాషా, మేఘనాథ్,పరశరములు, అలువాల శీను,అనంతగిరి రవి,గడ్డం మాల్సూర్, వెంకన్న,బల్లెం రవి, పొలిస్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 'నమస్తే" కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి




**- బల్దియా అదనపు కమిషనర్ సిహెచ్ రాజేందర్ రెడ్డి**

**-డి స్లడ్జింగ్ ఆపరేటర్లు,సెప్టిక్ ట్యాంక్ వర్కర్లకు నమస్తే కార్యక్రమం పై అవగాహన**

వరంగల్ ప్రతినిధి అక్టోబర్23 మేజర్ న్యూస్(సూర్య)డి స్లడ్జింగ్ ఆపరేటర్లు సెప్టిక్ ట్యాంక్ వర్కర్లు "నమస్తే'-నేషనల్ ఆక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఏకో సిస్టమ్) కార్యక్రమాన్ని సెప్టిక్ ట్యాంక్ ఆపరేటర్ లు సద్వినియోగం చేసుకోవాలని బల్దియా అదనపు కమిషనర్ సిహెచ్ రాజేందర్ రెడ్డి అన్నారు. బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో బుధవారం డి స్లెడ్జింగ్ ఆపరేటర్లు,సెప్టిక్ ట్యాంక్ వర్కర్లకు నమస్తే కార్యక్రమం పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో అదనపు కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ మల వ్యర్థాలు నిర్వహించే సిబ్బందికి నమస్తే కార్యక్రమం ఎంతో ఉపయుక్తమని ఇందుకోసం డి స్లడ్జింగ్ ఆపరేటర్లు సెప్టిక్ ట్యాంక్ వర్కర్లు నమస్తే పోర్టల్ లో తమ పూర్తి వివరాలు ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని తద్వారా కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం ఆయుష్మాన్ కార్డులను పొందడానికి అర్హులవుతారని సిబ్బంది స్వీయ రక్షణ కు పి పి ఈ కిట్లను కూడా అందజేయడం జరుగుతుందని తెలిపారు. కార్పొరేషన్ నుండి ఇప్పటికే పలు సెప్టిక్ ట్యాంక్ వాహనాలకు మల వ్యర్థాల సేకరణ కు అనుమతించడం జరిగిందని, ఇందుకోసం టోల్ ఫ్రీ నంబర్ 11420 అందుబాటులోకి తెచ్చామని,సెప్టిక్ ట్యాంకు ఆపరేటర్లు ఇట్టి నంబర్ పట్ల ప్రజల్లో చైతన్యం కలిగించి ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సెప్టిక్ ట్యాంకు శుభ్రపరచుకునేలా ప్రోత్సహించాలని,ఇట్టి పోర్టల్ లో నమోదు అయిన సిబ్బందికి సెప్టిక్ ట్యాంక్ కొనుగోలు చేసే క్రమం లో రూ.5 లక్షల వరకు సబ్సిడి లభిస్తుందని అదనపు కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సి ఏం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, ఎమ్ హెచ్ ఓ డాక్టర్ రాజేష్ ఆస్కి ప్రతినిధి డాక్టర్ రాజ్ మోహన్, సానిటరీ సూపర్వైజర్లు నరేందర్ భాస్కర్ సానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.